
నల్లగొండ **వార్త**

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 17, మార్చి 2025 | 16 పేజీలు



2వ పేజీలో..

## విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక పోటీలు ఆదర్శనీయం

మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, నల్లమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి




# సాగు, తాగు, విద్యుత్‌కు.. ఇబ్బంది లేకుండా చర్యలు

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త మార్చి 16** జిల్లాలో సాగునీటి సౌకర్యం పెరగడం, ఇతర కారణాలవల్ల విద్యుత్ డిమాండ్ సైతం బాగా పెరిగిందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఈ వేసవిలో సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు ఆదివారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అధికారులతో వ్యవసాయ నీటిపారుదల విద్యుత్తు అంశాలపై సమీక్ష నిర్వహించారు.



2 లో..

గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో సుమారు లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం ఎక్కువ వరి ధాన్యం ఐకెపి సెంటర్లకు వచ్చే అవకాశం ఉన్నందున ముదునుండే ఏర్పాట్లు చేసుకోవాలని, ధాన్యం కొనుగోలుకు అవసరమైన టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.



2 లో..


# మండుతున్న.. ఎండలు

**మునుగోడు, ప్రభాతవార్త :** తీవ్రమైన ఉష్ణోగ్రతలు వడగాలిపుల సమయంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు... రోజురోజుకు ఎండలు ముదురుతున్నాయి. భానుడి భగభగ ప్రజలు భగ్గుమని మండిపోతున్నారు. ఆదివారం మండలంలో గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఎండాకాలం ఏటా వచ్చేదే అయినప్పటికీ ఈసారి మరింత ప్రచండంగా ఉండబోతుందని తెలుస్తుంది..

మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల సమయంలో బయటకు రాలేకపోతున్న జనం

దాహం లేకున్నా తప్పనిసరి మంచినీరు తాగాలి

జాగ్రత్తలు పాటించకపోతే అంతే సంగతులు



# సామర్థ్యాల సాధనపై.. ఫోకస్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోఎంపిక చేసిన పాఠశాలల్లో బోధన

సీ గ్రేడ్ విద్యార్థులు గుర్తింపు

బోధనను పరిశీలిస్తున్న అధికారులు

విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంచేందుకు చర్యలు

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** నూతన విద్యా విధానం అమలులో రాష్ట్ర ప్రభుత్వ ము విద్యారంగాన్ని పటిష్టపరిచేందుకు అనేక పథకాలను ప్రవేశపెడుతూ అమలు చేస్తుంది. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటుకు దీటుగా తయారు చేయాలని ఉద్దేశంతో కంప్యూటర్ యుగంలో ప్రభుత్వ విద్యా రంగం కూడా ముందు వరుసలో ఉండాలని కొత్త ఆవిష్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ఇప్పటికే డిజిటల్ తరగతులు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్నారు. కంప్యూటర్ పై అవగాహన కల్పిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలల పోటీని తట్టుకునేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టి సౌకర్యాలను కల్పించి విద్యార్థుల్లో ఆంగ్ల భాష పట్ల పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్నారు.

### కృత్రిమ మేదతో బోధన, పాఠశాలల్లో ల్యాబ్స్ ప్రారంభం

గత రెండు విద్యా సంవత్సరాలుగా ప్రభుత్వం పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో విద్యార్థుల సంఖ్య కూడా పెరిగింది. విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచేందుకు కూడా పలు పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంగతి తెలిసిందే.

విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు మెరుగుపడితే విజ్ఞానవంతులుగా తయారవుతారు.

2వ పేజీలో..

# సామర్థ్యాల సాధనపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

చదవడం, రాయడంలో నైపుణ్యాలు పెంపొందించుకోవాల్సిన అవసరం విద్యార్థులపై ఉంది. అంతేకాకుండా మారుతున్న పరిస్థితులకు విద్యా విధానానికి అనుగుణంగా విద్యా రంగంలో మార్పులు తెస్తున్నారు. ఇందులో భాగంగానే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలల్లో మూడు నుంచి ఐదు తరగతులు చదువుతున్న విద్యార్థులకు కృత్రిమ మేధతో(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) తో విద్యాబోధన శనివారము ప్రారంభమైంది. సీ గ్రేడ్ విద్యార్థుల్లో మెరుగైన విద్యా సామర్థ్యాలను పెంపొందించేందుకుగాను కృత్రిమ మేధా తో విద్యాబోధన ఎంతగానో ఉపయోగపడుతుంది. సూర్యాపేట జిల్లాలో 700 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 488 ప్రాథమిక పాఠశాలలో ఉన్నాయి. ఆయా జిల్లాల్లో మొదటి విడతగా కొన్ని పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి కృత్రిమ మేధా తో విద్యాబోధన చేపట్టారు. సూర్యాపేట జిల్లాలో 11 మండలాల్లో 13 పాఠశాలలను ఎంపిక చేశారు. ఆయా పాఠశాలల్లో మూడు నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న సీ గ్రేడ్ విద్యార్థులను గుర్తించి పాఠాలు చెప్పడం ప్రారంభించారు. వీరికి 70 కంప్యూటర్ల ద్వారా తెలుగు వాచకం గణిత అభ్యాసాలపై 20 నిమిషాల వ్యవధిలో పాటలు బోధిస్తున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఎంపిక చేసిన పాఠశాలల్లో కృత్రిమ మేధతో విద్యాబోధన ప్రారంభోత్సవం చేశారు. విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని అధికారులు పేర్కొన్నారు. సి గ్రేడ్ విద్యార్థులకు కృత్రిమ మేధతో విద్యాబోధన చేసి వారిలో విద్యాసామర్థ్యాలను మెరుగుపరిచి ఏ, బి గ్రేడ్ లోకి తీసుకొచ్చేందుకు ఈ బోధన తోడ్పడుతుందని అధికారులు పేర్కొన్నారు. విద్యార్థులు చదవడం రాయడంలో పూర్తిస్థాయి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని అధికారులు కోరుతున్నారు. నేటి సమాజంలో కంప్యూటర్ ప్రాధాన్యత పెరిగింది. వివిధ శాఖలకు సంబంధించి సమాచారాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ ద్వారా స్వీకరిస్తున్నారు. మెయిల్ ద్వారా సమాచారాలను పంపుతున్నారు. ఈ క్రమంలో కంప్యూటర్ నేర్చుకోవడం విద్యార్థులకు అవసరం. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వము, విద్యాశాఖ అధికారులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవసరమని భావించి ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించేందుకు భాషా పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకుగాను కృత్రిమ మే ద తో విద్యా బోధన ఉపయోగపడుతుంది. నూతన విద్యా విధానంతో విద్యారంగంలో అనేక సంస్కరణ లు ప్రవేశ పెడుతున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి తప్ప మూతపడకుండా చూడాలని ఒకవైపు అధికారులు మరోవైపు ప్రభుత్వము పటిష్టమైన చర్యలు తీసుకుంటుంది. మూతపడిన పాఠశాలలను సైతం ప్రారంభించేందుకు ప్రణాళిక రూపొందిస్తుంది. పేద విద్యార్థుల సంక్షేమం దృశ్య ప్రభుత్వ పాఠశాలలను కొనసాగించాలని విద్యార్థులు లేకపోతే చేర్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలు ఉపాధ్యాయులు చేపట్టాలని అధికారులు అంటున్నారు. ప్రతి గ్రామంలో, ఆవాస గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాల ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. మధ్యాహ్న భోజనం అమలు మొదలు కొని యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు, ప్రత్యేక తరగతుల నిర్వహణలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించడం తదితర కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై ప్రభుత్వము దృష్టి సారించింది. ఈ క్రమంలోనే మరో అడుగు ముందుకేసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యాబోధన నిర్వహిస్తుంది. దశలవారీగా ఈ బోధనను అమలు చేసి విద్యార్థుల్లో పూర్తిస్థాయి సామర్థ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటుంది. అధికారులు కృత్రిమ మేధతో చేసే బోధనను పరిశీలిస్తున్నారు. పలు సూచనలు ఇస్తున్నారు. ఈ బోధన సత్ఫలితాలు ఇస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక పోటీలు ఆదర్శనీయం

కోదాడ, మార్చి 16, ప్రభాతవార్త : కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ప్రశంసనీయమని రాష్ట్ర నీటిపారుదల , పౌర సరఫరాల శాఖామాత్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు అన్నారు. ఆదివారం స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి క్రీడా, సాహిత్య సంస్కృతిక ఉత్సవాల ప్రారంభ సభ సమావేశంలోముఖ్య అతిథులుగా నల్గొండ ఎంపీ రఘు వీర్ రెడ్డి తో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో యువత కానీ పెద్దవాళ్లు కానీ క్రీడలకు సమయం కేటాయించే పరిస్థితుల్లో లేరన్నారు. గతం లో ఎమ్మెల్యేలకు కూడా క్రీడా పోటీలు ఉండేవని ప్రస్తుతం సమయం లేక క్రీడలు ఆడ లేకపోతున్నామని చెప్పారు.ఇటువంటి పరిస్థితుల్లో కోదాడ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్రస్థాయిలో క్రీడా సాహిత్య సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం ఆదర్శనీయమన్నారు. ఉద్యోగులుగా సమాజానికి మూడు నాలుగు దశాబ్దాలు సేవలందించి ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యుల ఎడబాటు నుండి ఉపశమనం పొందేందుకు ఈ ఉత్సవాలు ఎంతో దోహద పడతాయన్నారు. గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా రోడ్డు రవాణా శాఖ మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి కృషి చేశానన్నారు.కోదాడ జడ్చర్ల, కోదాడ, ఖమ్మం,కొరివి రహదారుల ఏర్పాటుకు కృషి చేశానన్నారు. సమాజానికి విద్య వైద్యం తో పాటు, మౌళిక సదుపాయాలు ఎంతో ఆవశ్యకం అన్నారు. ఉచిత పథకాలు అర్హులకే ఇవ్వాలనేది తన అభి ప్రాయం అన్నారు. బడ్జెట్ సమావేశాల అనంతరం విశ్రాంత ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో సమావేశం ఏర్పరిచి అవసరమైతే ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యలన్నిటినీ పరిష్కరిస్తానన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వం ఉద్యోగుల విశ్రాంతి ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వమని అన్నారు.విశ్రాంత ఉద్యోగులంతా తమ కుటుంబ సభ్యులే నన్నారు తాను ఒక విశ్రాంతి ఉద్యోగినేనని తనకు కూడా సంఘంలో సభ్యత్వం ఇవ్వాలన్నారు అనంతరం తన నిధుల నుండి గరిడే పల్లి విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనానికి 5 లక్షల నిధులు కేటాయించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ డా. సుధాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం తమ సమస్యలకు పరిష్కారానికి రాష్ట్ర సంఘంతో చర్చలు జరిపి పరిష్కరించేందుకు కృషి చేయాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 90 లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులు ప్రభుత్వానికి అండగా ఉంటారన్నారు క్యాష్ లెస్ హెల్త్ కార్డుల సమస్య పరిష్కరించాలని, హెల్త్ కార్డుల కోసం వన్ పర్సెంట్ చెల్లించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో ప్రారంభ సమావేశ ఉత్సవాల్లో రిషి డాన్స్ అకాడమీ చిన్నారుల నృత్య ప్రదర్శనలతో పాటు విశ్రాంత ఉద్యోగుల కళాకారుల పాటలు పౌరాణిక ఏకపాత్రాభినయాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, డీసీసీ బి మాజీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, రాష్ట్ర జనరల్ సెక్రెటరి చంద్ర శేఖర్ ,జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎర్నేని రామారావు, వేనేపల్లి శ్రీని వాస్, క్లబ్ అధ్యక్షుడు పట్టాభి రెడ్డి అన్ని జిల్లా ల అధ్య క్ష కార్య ధర్శులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

# సాగు, తాగు నీరు, విద్యుత్‌కు ఇబ్బంది లేకుండా చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

కాగా వ్యవసాయ శాఖకు 80 క్లస్టర్లు ,ఏఈ పోస్టులు కావాలని జిల్లా వ్యవసాయ అధికారి సమావేశం దృష్టికి తీసుకురాగా, మంత్రి తక్షణమే స్పందించి సమావేశ మందిరం నుండే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో ఫోన్ లో మాట్లాడి క్లస్టర్లను మంజూరు చేయాలని కోరగా, అందుకు మంత్రి స్పందించారు.నెలలోపు ఈ క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని మంత్రి ప్రకటించారు. జిల్లాలో సన్న రకం ధాన్యాన్ని ప్రోత్సహించాలని, ప్రస్తుతం సాగులో ఉన్న పంటలతోపాటు ,తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఇటు ఇరిగేషన్ అధికారులు , అటు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో విద్యుత్ కి ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని, నల్గొండ పట్టణంతో పాటు, గ్రామాలలో ఎలాంటి కోతలు ఉండవద్దని, ఆయకట్టు చివరి భూముల వరకు సాగునీటిని అందించేందుకు జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని మంత్రి అభినందించారు. జిల్లాలో అధికారులు అందరూ రాత్రి, పగలు కష్టపడి పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకొస్తున్నారని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం దాన్యం సేకరణ బాగా చేశారని అదే విధంగా రబిలో సైతం చేయాలని చెప్పారు. వచ్చే నెల ఒకటి లేదా రెండు తేదీలలో 36 కోట్ల రూపాయలతో నిర్మించనున్న జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనతో పాటు, ,15 సబ్ స్టేషన్ లకు శంకుస్థాపన ,మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ భవన శంకుస్థాపన, అలాగే ఇతర ముఖ్యమైన కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లా కేంద్రంలో కొత్త పోలీస్ క్వార్టర్ల నిర్మాణం మంజూరు రాబోతున్నదని, అలాగే డిఎస్పీ ఆఫీస్ మంజూరైన కారణంగా వాటికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు.520 కోట్ల రూపాయలతో మంజూరైన బైపాస్ రోడ్డు టెండర్లు పూర్తయ్యాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సమావేశం ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎమ్మార్పీ ,ఎస్ఎల్బీసీ హై లెవెల్ కెనాల్ ద్వారా అందిస్తున్న సాగునీరు, పంటల పరిస్థితి, తాగునీరు, విద్యుత్తు, తదితర అంశాలపై వివరాలను మంత్రికి తెలియజేశారు. అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ట్రాన్స్కో ఎస్ ఈ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రవణ్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# మండుతున్న.. ఎండలు...

(మొదటి పేజీ తరువాయి..)

బయటకు వెళ్లేటప్పుడు త్రాగునీటిని వెంట తీసుకొని వెళ్ళాలి. ఓరల్ రీహైడ్రేషన్ సాల్యూషన్(ఓ ఆర్ ఎస్) ప్యాకెట్స్ వినియోగించాలి. దాహం తీయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరును త్రాగాలి. పార్కింగ్ చేసిన వాహనాలలో ఉండ రాదు. వాహనం లోపల ఉష్ణోగ్రత ప్రమాదకరంగా ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. నిమ్మరసం, మజ్జిగ, లస్సీ ఇలాంటివి ఇంట్లో తయారుచేసిన పానీయాలు ఉప్పు కలిపిన పండ్ల రసాయనాలను తీసుకోవాలి. పుచ్చ, కర్బుజా, ఆరంజ్, ద్రాక్ష , పైనాపిల్ వంటి అధిక నీటి కంటెంట్ ఉన్న పండ్లను ఎక్కువగా తినాలి. దోసకాయ పాలకూర కూరగాయలను ఎక్కువగా వాడాలి. సన్నని వదులుగా ఉండే కాటన్ వస్త్రాలు శరీరానికి ధరించాలి. గొడుగు, టోపీ, టవల్ వంటి వస్త్రాలు వాడడం వల్ల మనం ఎండ వేడి నుండి రక్షి ంచుకోవచ్చు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల సమయంలో ఎండ వేడిమి ఎక్కువగా ఉంటుంది గనుక బయటకు రావద్దు. బాగా చల్లని ప్రదేశంలో ఉండాలి. పగటిపూట కిటికీలు, కర్టెన్లు మూసి ఉంచాలి. అనారోగ్యంతో ఉన్నవారు అదనపు శ్రద్ధ వహించాలి. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, గుండె జబ్బులు గలవారు, మానసిక వ్యాధి ఉన్నవాళ్లు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఆల్కహాల్, టీ, కాఫీ, శీతల పానీయాలు పెద్ద మొత్తంలో తీసుకోవద్దు. ప్రతి 20 నిమిషాలకు ఒక్కసారి గ్లాస్ నీరు కచ్చితంగా తాగాలి.

**జాగ్రత్తలు పాటించకపోతే అంతే సంగతులు అంటున్న మండల వైద్య నిపుణులు డాక్టర్ మాధురి తీసుకోవాల్సిన జాగ్రత్తలు...**



వేసవి తాపానికి తట్టుకోవాలంటే జీవనశైలితో పాటు ఆహార నియమాలలో కొన్ని మార్పులు తప్పనిసరి. మాంసాహారం తగ్గించి, శాఖాహారం పెంచుకోవాలి. ఎక్కువ మొత్తంలో సూపులు తీసుకోవాలి. మజ్జిక, పండ్లు, రసాలు, అంబలి వంటి రోజు నియమాలలో భాగం చేసుకోవాలి. తప్పనిసరి అయితేనే బయటికి వెళ్లాలి. చలువ అద్దాలను వాడాలి. వ్యక్తిగతంగా శుభ్రత పాటించాలి. సులభంగా జీర్ణమయ్యే పదార్థాలు మాత్రమే తీసుకోవాలి.

**ఎంత నీరును తాగాలి....**

ఎంత నీరు తాగాము, ఎంత నీరు చెమ ట ద్వారా బయటికి వెళ్లి పోతుంది? దాహం వేసిందా? ఎక్కువగా శ్రమ పడ్డామా? ఇలాంటి అపోహలు లేకుండా ఇంట్లోనే ఉన్నాసరే తప్పనిసరిగా మంచినీరు తాగుతూ ఉండాలి. నీళ్లు ఎక్కువ తాగితే కడుపు నుండి పోయి ఆకలి ఉండదని అంటారు కానీ ఇది నిజం కాదు. ప్రతి 20 నిమిషాలకు ఒక గ్లాసు మంచినీరు తీసుకోవాలి. మూడు పూటలా స్నానం చేయాలి శరీరానికి సాధ్యమైనంత వరకు చల్లబరుస్తూ ఉండాలి.

**వడదెబ్బకు తగిన జాగ్రత్తలు**

వడదెబ్బతో బాధపడే వారు తామరాకులు, అరటా కుల పక్కా మీద పడుకుంటే ఒంట్లో వేడి లాగేస్తుంది. మల్లెపూలు, చామంతి లు చలవనిస్తాయి. వారస్ పానీ అని ఎక్కువగా తాగాలి. ఒక గ్లాసు మజ్జిగలో ఒక నిమ్మకాయ రసం, చిటికెడంత సైంధవ లవణము, కొద్దిగా పంచదార, కొంత తేనె, ఉప్పును మిశ్రమము చేస్తే మరో గొప్ప ఓఆర్ఎస్ అవుతుంది. మితిమీరిన జ్వరం వాంతులు కడుపులో నొప్పి విరోచనాలు ఉన్నట్లయితే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రంలోని వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# బి.ఆర్.యస్ పార్టీ బలోపేతానికి కృషి: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 16:**
టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్సీ ఎం సీ కోటిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం గుర్రంపోడు మండల కేంద్రంలో రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు నూతన బి.ఆర్.యస్ అభిమానుల కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కార్యాలయాన్ని కొబ్బరికాయలు కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ బి.ఆర్.యస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, బి.ఆర్.యస్ కార్యకర్తల కోసం కృషి చేస్తానని, ప్రతి ఒక కార్యకర్త వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.యస్ సత్తా చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పాశం గోపాల్ రెడ్డి, మాజీ యం.పి.పి పోలే రామచంద్రయ్య, రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల అధ్యక్షుడు రాజేష్ రెడ్డి, తేనెపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాగరాజు నాయక్, పోచంపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ జాల మల్లేష్ యాదవ్, తాజా మాజీ



బాల్ రెడ్డి, పిట్టలగూడెం గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు సైదిరెడ్డి, వేముల యాదయ్య, కుంటిగొర్ల లింగయ్య యాదవ్, ఇస్మాయిల్, శ్రీధర్, శ్రీరాములు, మాజీ సర్పంచ్ లు, మాజీ యం.పి.టి.సి లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల వెంకట్ రెడ్డికి ప్రముఖుల ఘన నివాళి

**చిట్యాల రూరల్, మార్చ్ 16, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామ మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి తండ్రి కంచర్ల వెంకట్ రెడ్డి శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం నకిరేకల్, నల్గొండ మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, మదర్ డెయిరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్ రెడ్డి, చిట్యాల సింగిల్విండో చైర్మన్ సుంకరి మల్లేశం గౌడ్ వేర్వేరుగా ఆగ్రామంలోని మృతుడి నివాసానికి వెళ్లి వెంకట్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. నివాళులర్పించిన వారిలో ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, మాజీ సింగిల్విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరి గౌడ్, నాయకులు కొలను వెంకటేష్ గౌడ్, చిట్యాల సింగిల్విండో వైస్ చైర్మన్ మెండె సైదులు, బీఆర్ఎస్ చిట్యాల పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

**హాలియా, ప్రభాతవార్త, మార్చి16:**
హాలియా మున్సిపాలిటీకి చెందిన షేక్ మక్బూల్ గత కొద్ది రోజుల క్రితం పెరాలసిస్ తో ఇబ్బందులు పడుతున్నాడు. విషయం తెలుసుకున్న పదో తరగతి (19992000) బ్యాచ్ కి చెందిన స్నేహితులు ఆదివారం 70 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పదో తరగతి బ్యాచ్ కి చెందిన స్నేహితులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న తోటి స్నేహితుడికి తమ వంతుగా సహాయం చేయడం ఆనందంగా ఉందన్నారు. మునుముందు కూడా ఎవరు ఏ ఆపదలో ఉన్నా ఆదుకుంటామని తెలిపారు. ఆర్థిక సహాయం చేసిన పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ఎడవల్లి



రాంబాబులు వారిని అభినందించారు. కార్యక్రమంలో కే. రాజు. పి. వేణుగోపాల్, డి. రాజు, శేఖర్, శివకుమార్, ఖయ్యాం, నరేష్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల గోడపత్రాలు ఆవిష్కరణ

**చిట్యాల రూరల్, మార్చ్ 16, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల గోడపత్రికలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్ రెడ్డితో కలిసి నకిరేకల్ లోని తన నివాసంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బండ లింగస్వామి మాట్లాడుతూ.. ఈనెల 22 నుండి 28 వరకు బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, భజన మండలి అధ్యక్షుడు గోపగోని రామదాసు, మాజీ వైస్ ఎంపీపీ బండ కిష్టయ్య, దోర్నాల రామచంద్రం, గోపగోని నర్సింహ, చెరుకు స్వామి, అన్నెబోయిన రమేష్, బుస్సు శ్రీనివాస్, అనుముల నాగభూషణం, జవాజి శేఖర్, కాసర్ల రాజు గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కృత్రిమ మేధస్సుతో ముందుకు సాగాలి

**....ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**మల్యాల, ప్రభాతవార్త** నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులందరూ కృత్రిమ మేధస్సు గురించి తెలుసుకుని సమాజంలో చోటు చేసుకున్నటువంటి మార్పులను దృష్టిలో పెట్టుకొని ఇతరుల కంటే పై చేయి గా ముందుకు సాగాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు, ఆది వారం మల్యాల క్రాస్ రోడ్డు వద్ద గల ఆల్ ఫోర్స్ విద్యా సంస్థ వార్షికోత్స వం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు, విద్యార్థులకు నైపుణ్యం చాలా ముఖ్యమైనదనీ, ప్రతి విద్యార్థి సృజనాత్మక త పెంపొం దించుకొని ఉపాధ్యాయుల బోధనతో పాటు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు పాటుపడాలన్నారు, వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించిన వివిధ పరీక్షలతో పాటు ఉత్తమ ప్రదర్శన తో ప్రతిభ కనపరిచిన విద్యార్థు లకు ఈ సందర్భంగా అందజేశారు, వేదికలలో బ్బాగ గా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి పలు సంస్కృతిక కార్యక్రమాలు అలరించారు, కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఏ ఓ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## నేరాలు-దారుణాలు

## దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం అందజేత..

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 16:**



అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామంలోని శ్రీ సీతా రామాంజ నేయ స్వామి దేవలయానికి బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ ఆదివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు 1,00,116/ విరాళం అందజేశారు. కార్యక్రమంలో అనుముల మండల మాజీ జడ్పిటిసి రావుల బిక్షం యాదవ్, యంపిటిసి ల ఫోరం నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు రావుల రాంబాబు యాదవ్, వెంపటి వెంకట్ నారాయణ, రావుల సైదయ్య, షేక్ గౌస్, రావుల రాజు, నల్ల సాగర్, రావుల నరేష్ పాల్గొన్నారు.

## బండి సంజయ్ ని కలిసిన భాస్కర్ నాయక్

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 16:**
కరీంనగర్ ఎంపీ కార్యా లయంలో కేంద్ర హోం మంత్రి ,బీజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండిసంజయ్ కుమార్ నీ బీజేపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కేతవత్ భాస్కర్ నాయక్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది కాబట్టి దానికి నాయకులం మనమందరం కష్టపడి పని చేయాలని సూచించినట్లు తెలిపారు.



## సహకార సంఘంలో తక్కువ ధరలో జనరిక్ మందులు

**చొప్పదండి ప్రభాతవార్త,**
చొప్పదండి ప్రాథమిక రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాణ్యమైన చవక ధరల జనరిక్ మందుల షాపులో ప్రజలు తమకు అవసరమైన అన్ని రకాల మందులను 75!! తక్కువ ధరకుకొని లబ్ది పొందాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.జనరిక్ మందులకు ప్రాచుర్యం కల్పించే ప్రచార ఉద్యమంలో భాగంగా చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, తాజా మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో జనరిక్ మందుల గోడ పత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తక్కువ ధరకు మందులు అందించడానికి ప్రారంభించిన పీఎం జనరిక్ ఔషధ యోజన కార్యక్రమాన్ని చొప్పదండి సొసైటీ అందిపుచ్చు కోవడం హర్షణీయం అని మండలంలోని పెద్దలు ప్రజలకు విస్తృతంగా తెలియ చేసి ప్రజలకు లబ్ధి చేకూర్చాలని ఆయన కోరారు.ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవాభావం తో ప్రజలకు మేలు చేకూర్చడానికి గ్రామీణ ప్రాంతంలో మందుల షాపు ఏర్పాటు చేయించిన సొసైటీ ఛైర్మెన్ వెల్మ మల్లారెడ్డి , పాలక వర్గ సభ్యులకు ముఖ్య కార్యనిర్వాహధికారి కళ్లెం తిరుపతి రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను సంఘ సభ్యులైన రైతులు ప్రజలకు తెలియ పర్చి వారికి చవకగా ఔషధాలు అందేలా చూడాలని సింగిరెడ్డి కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ విలాసాగరం అంజయ్య, బద్దెనపల్లి రాజేందర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్లు వెల్మ బాపురెడ్డి, ఒంటెల గంగారెడ్డి, రైతులు మండల సాగర్, సామల శ్రీనివాస్, అప్పిడి రాజిరెడ్డి, కాశవేని మల్లేశం, అమనగంటి శంకరయ్య , తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో యువత సాగాలి


శ్రీను, చల్ల ప్రకాష్ రావు, వంగవేటీ గురునాదం, ఓరుగంటి పాండు, డోగుపర్తి హైమ , చల్ల లక్ష్మి ్మ నరసయ్య, వెంపటి ప్రసాద్, బండారు శ్రీను, జగిని ప్రసాద్ గరిడేపల్లి లక్స్మణ్ రావు ఇమ్మడి అనంత చక్రవర్తి, వంగవేటి భరత్ చంద్ర, ఆర్యవైశ్య , వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

*కోదాడ, మార్చి 16, ప్రభాతవార్త:*
ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్ పేర్కొన్నారు ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ప్రధాన రహదారిపై , పాత ఎంపీపీ కార్యాలయం నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహాలకు వైశ్య ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు పట్టుదల, కార్యదీక్షతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు అన్నారు. నేటి యువత ఆయన పట్టుదలను, లక్ష సాధనను స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం కోదాడ గాంధీ గుడుగుంట్ల అప్పయ్య వర్ధంతిని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం ఎదుట గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పైడిమర్రి నారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పైడిమరి సత్య బాబు పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన క్ధార్యదర్శి పందిరి సత్య నారాయణ, అవోపా అధ్యక్షులు ఇమ్మడి రమేష్, వంగవేటి




# పట్టాలిచ్చిన స్థలంలో గృహాలు నిర్మించాలి



*నడిగూడెం, మార్చి 16, ప్రభాతవార్త:*
మండలం లోని బృందావనపురం గ్రామంలో ఆదివారం సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వము సర్వే నెంబర్ 359/2లో మూడెకరాలలో 97 మంది లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. సదరు ప్లాట్ లలో పట్టాలు పొందిన వారందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు పరచాలని మండలం లోని అన్ని గ్రామాలలో ఉపాధి హామీ పనికి రోజు కూలి 300 ఇవ్వాలని రేషన్ కార్డులు, ఇండ్లు వికలాంగుల, వితంతు,వృద్ధాప్య పింఛన్లు, మంజూరు చేయాలని రైతుబంధు, రైతు భరోసా అమలు చేయాలని ఎండిపోయిన పంట పొలాలకు 30 వేల రూపాయల నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లం వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, బొడ్డు వెంకట నారాయణ, శాఖ కార్యదర్శ ముసుకు వీరస్వామి, కాసాని వినోద్, కంభంపాటి వీరస్వామి, కాసాని వినోద్, అంజమ్మ, వెంకన్న, అంజయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి గురుకుల పాఠశాలలో బ్యాగ్ లాగ్ సీట్ల భర్తీ

### బీసీ గురుకుల ఇన్చార్జి ప్రిన్సిపల్ గోపాలకృష్ణ

**మునగాల మార్చి 16 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ గురుకుల పాఠశాలలో 2025 26 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న 6, 7, 8, 9 వ తరగతుల సీట్లను భర్తీ చేయడానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఈ నెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఆకు పాముల ఇన్చార్జి ప్రిన్సిపల్ రాధాకృష్ణ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామ శివారులో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆన్ లైన్లో లేదా మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల విద్యాలయ సంస్థ వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.దరఖాస్తు చేసుకున్నవిద్యార్థులకు ఏప్రిల్ 20న ఆదివారం న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు, ప్రవేశ పరీక్ష లో వచ్చిన మెరిట్ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుందని ప్రవేశ పరీక్షకు అర్హత గల విద్యార్థులు ఆన్ లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కోరారు .మరిన్నివివరాల కోసం అధికారిక వెబ్ సైట్ పొందుపరిచినట్లు తెలిపారు.

## గ్రూపు 2 లో రాణించిన సతీష్ కు సత్కారం

*చిలుకూరు మార్చి 16 ప్రభాతవార్త*



మండలంలోని నారాయణపురం పాలెం గ్రామ నివాసి బూర సతీష్ వ్యవసాయ కుటుంబంలో జన్మించి గ్రూపు 2 ఫలితాలలో 206 ర్యాంకు సాధించిన సందర్భంగా ఆ గ్రామానికి చెందిన సతీష్ గురువు విద్యావేత్త తమ్మన బోయిన శ్రీనివాస రావు దంపతులు మరియు మాజీ జిల్లా కో ఆప్షన్ జానీ మియా మాజీ ఎంపీటీసీ మండవ శైలజ మధు లు ఘనంగా సత్కరించి అభినందించారు ఇప్పటికే సతీష్ కలెక్టరేట్లో సూపర్డెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**కోదాడ, మార్చి 16, ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యాశాఖ ఆదేశాలనుల్లంఘిన్నిచి ఎవరైనా రెండు పూటలు పాఠశాల నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని మండల విద్యాధికారి సలీం షరీఫ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల సౌలభ్యం కోసం వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వము, విద్యాశాఖ ఈనెల 15వ తారీకు నుండి ఉదయం ఏడు గంటల 45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఒక పూట మాత్రమే తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినారు. అందుకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలన్నారు. పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఉన్న పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు ప్రారంభమైననాటి నుండి మధ్యాహ్నం ఒంటిగంట నుండి 5 గంటల వరకు వారు తరగతుల నిర్వహించవచ్చని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను ఎవరు అతిక్రమించినా ఉన్నతాధికారుల చర్యలకు బాధ్యులవుతారని తెలిపారు.

## కబడ్డీ క్రీడాకారుడు లక్ష్మయ్యకు నివాళులు



**చిలుకూరు మార్చి 16 ప్రభాతవార్త:** చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు కొదార్ లక్ష ్మయ్య ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు ఆయన నివాసం వద్ద జరిగిన సంతాప సభలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మృతిని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు లక్ష ్మయ్య మృతి బాధాకరమని మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు లక్ష ్మయ్యకు సంతాపం తెలిపిన వారిలో సొసైటీ చైర్మన్ అలస కాని జనార్ధన్ తాళ్లూరి శ్రీనివాస్ ఎస్కే పాషా అంబాల రాంబాబు వివిధ పార్టీల నాయకులు ఉపాధ్యాయ యూనియన్ సంఘం తదితరులు ఉన్నారు

## ఆలయానికి రూ. లక్ష విరాళం

*నడిగూడెం, మార్చి 16, ప్రభాతవార్త:*



నడిగూడెం గ్రామానికి చెందిన ప్రస్తుతం మిర్యాలగూడలో నివాసం ఉంటున్న వేముల నాగేశ్వరరావు వెంకటరమణ కుటుంబ సభ్యులు నడిగూడెంలో శ్రీకోదండరామస్వామి దేవస్థానానికి అనుబంధంగా నిర్మిస్తున్న సీతారామ కళ్యాణ మండపానికి లక్ష 116 లు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ భవిరిశెట్టి వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి కొండా వెంకట సత్యనారాయణ గుప్తాలు తెలిపారు. మిర్యాలగూడ కు చెందిన శ్రీకర్ రైస్ ఇండస్ట్రీ నిర్వాహకుడు కొండా సురేష్ గుప్తా రూ:10, 116లు విరాళం గా అందజేశారు. దాతలను కమిటీ సభ్యులు వందనపు సూర్యప్రకాశరావు, గజ్జి అప్పారావులు అభినందించారు. దాతలు ముందుకు వచ్చి కళ్యాణ మండపనిర్మాణానికి సహకరించాలని అన్నారు.


## వంట కార్మికుల వేతనాలు పెంచడానికి కేంద్ర ప్రభుత్వం క్రుషి చేయాలి

**ములుగు, మార్చి 16, ప్రభాతవార్త :** ఆల్ ఇండియా మిడ్డేమీల్స్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న జాతీయ సమితి సభ్యులు, తెలంగాణ మధ్యాహ్నా భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ మధ్యాహ్నా భోజన పథకం వంట కార్మికులకు కేంద్ర ప్రభుత్వం కేవలం రూ,,600/ మాత్రమే ఇస్తుంది ఇది ఏమైనా వేతనమేనా, అమలు చేయడం కోసం క్రుషి చేయవలసినదిగా డిమాండ్ చేస్తున్నాము..

## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

**నడిగూడెం, మార్చి 16, ప్రభాతవార్త:** తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరు కొనసాగించాలని ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు నూనె నాగన్న డిమాండ్ చేశారు. ఆదివారం అమర జీవి జయంతిని పురస్కరించుకొని నడిగూడెంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం నిర్ణయం మార్చుకొని అమరజీవి పేరు కొనసాగించాలని కోరారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు ఆయన చేసిన త్యాగం ఎనలేనిది అన్నారు .కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తం ఎంవీ రమణారావు ఆర్యవైశ్య సంఘం నాయకులు చెన్నూరు వెంకటేశ్వర్లు గజ్జి అప్పారావు కొండా వెంకన్న సూర్య ప్రకాష్ రావు దివ్వెల శ్రీనివాస్బో నగిరి ఉపేందర్ కృష్ణమూర్తి, నాగేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని వెంకన్న గడ్డం మల్లేష్ యాదవ్ వేపూరి సుధీర్ దున్న శ్రీనివాస్, రఫీ పాల్గొన్నారు.





# గుడిసెలు వేసుకున్న పేదలకు ఇండ్లను నిర్మించి ఇవ్వాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి

*బీబీనగర్, మార్చి 16 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రాయరావుపేట లోని సర్వేనెంబర్ 178లో గుడిసెలు వేసుకున్న ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండలంలోని రాయరావుపేట గ్రామంలో గల సర్వేనెంబర్ 178లో సిపిఎం ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న కార్యక్రమంలో పాల్గొని చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ సర్వే నెంబర్ లో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు పేదలకు ఇండ్ల పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారని, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఆనాడు ఇండ్లను నిర్మించుకోలేదని అన్నారు. గత రెండు, మూడేళ్ల క్రితం సిపిఎం ఆధ్వర్యంలో పేదలు పోరాటం చేసిన ఫలితంగా గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఇట్టి ప్రభుత్వ స్థలంలో ఇల్లు లేని పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇస్తామని అప్పటి ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం చేస్తామని బోర్డు తగిలించారే తప్ప పేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వలేదని గుర్తు చేశారు.25 ఏళ్ల క్రితం ఇళ్ల స్థలాలు ఇచ్చినటువంటి అప్పటి ప్రభుత్వం నుండి నేటి వరకు మూడు ప్రభుత్వాలు మారినా రాయరావుపేట పేదలకు సొంత ఇంటి కళ నెరవేరలేదన్నారు.25 ఏళ్లలో ఒక్క కుటుంబంతో ఉన్న ఇల్లు నేడు మూడు కుటుంబాలతో ఒకే ఇల్లుగా ఉన్నదని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేస్తామని చెప్పిందన్నారు. అందుకు ప్రజా పాలన సందర్భంగా గ్రామ సభలు నిర్వహించింది. రాయరావుపేటలో జరిగిన గ్రామసభలో సొంత జాగా ఉన్న వాళ్ళని మాత్రమే ఎంపిక చేశారని అన్నారు. సొంత జాగా లేని వాళ్ళు సర్వే నెంబర్ 178 లో గుడిసెలు వేసుకున్నారని, గుడిసెలు వేసుకున్న వారికి ఇక్కడే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయుటకు స్థానిక తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్, ఎమ్మెల్యే, మంత్రి బాధ్యత వహించాలన్నారు. రాయరావుపేటలో ఇప్పటికే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని చిన్న తరహా పరిశ్రమలకు గత ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. కానీ ఇదే గ్రామంలో సొంత ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉంటూ, ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు మగ్గుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ స్థలంలో అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించకపోతే రానున్న కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఎరుకలి ఎల్లయ్య గౌడ్, నాయకులు మెట్టు వినోద్ కుమార్, గద్దె యాదగిరి, బండ యాదగిరి, గంగదారి చంద్రయ్య, గంగదారి కృష్ణ, గద్దె శివాని, గద్దె విజయ, పోరుబోతుల అనూష, పసుపుల కలమ్మ, పోరుబోతుల పద్మ, రంగ చిత్తం కుమార్, గద్దె రాజు, పసుపుల అరుణ్, భాగ్యమ్మ, ఉపేందర్, ఉమారాణి, గాడి లక్ష్మి ృ, కృష్ణ, బాలమణి, గంగదారి దాసు, పోరుబోతుల కృష్ణ, దొడ్డి మల్లేశ తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి

*: ఆత్మకూరు(ఎం) మార్చి 16 ప్రభాతవార్త:*

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి, ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఆదివారం ఆ మహనీయుని విగ్రహానికి పూలవాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... మాతృభాష తెలుగు రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. ఆయన కృషితేనే తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని, పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు పోలిశెట్టి నరసయ్య, పట్టణ అధ్యక్షులు మురారి శెట్టి మల్లేశం, దాచ శ్రీహరి, రావుల వెంకన్న, గందె. సత్యనారాయణ, మురారి శెట్టి నరసయ్య, శ్రీశైలం, శంకర్, వెంకటేశ్వర్లు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మలు దహనం

*: ఆత్మకూరు (ఎం)మార్చి 16 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని మోత్కూర్ భువనగిరి ప్రధాన రోడ్డుపై మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కెటిఆర్, గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ల దిష్టి బొమ్మలను ఆదివారం దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కెటిఆర్,గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి లు అనుచిత వాక్యాలు చేయడం సరికాదన్నారు. వారు మాట్లాడే తీరు దళితుల పై ఉన్న సంస్కారానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా కెటిఆర్, జగదీశ్వర్ రెడ్డి లు స్పీకర్ ప్రసాద్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నాగం లక్ష్మా రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు దొంతర బోయిన నవ్య భాస్కర్, తాజా మాజీ వార్డు మెంబర్లు కానుకుంట్ల యాదగిరి, కోరే మల్లేశం, ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు కూరెళ్ల అనిల్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేగాని కిరణ్, నాయకులు పాశం వెంకట్ రెడ్డి, కట్టెకోల అబ్బసాయిలు, అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.



## బాదిత కుటుంబానికి బియ్యం అందజేత

*ఆత్మకూరు(ఎం) మార్చి 16 ప్రభాతవార్త :*

మండలంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన రాగటి ఆదినారాయణ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాని పరామర్శించి, మండల గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథ గౌడ్ మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం ను అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘము అధ్యక్షులు పంజాల నర్సయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు బిసు చందర్ గౌడ్, ఉపాధ్యక్షులు నాతి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడిగే వెంకన్న, మాజీ అధ్యక్షులు పోనాగని జహంగీర్ గౌడ్, డైరెక్టర్ లు బూడిద నాగరాజు గౌడ్, గౌడ సంఘము యువ నాయకులు బూడిద స్వామి గౌడ్, శిగ లక్ష్మన్, పోతాగని శ్రీను, బూడిద వెంకటేష్, రాగటి మత్యాగిరి, బూడిద శేఖర్, భాను తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*ఆత్మకూరు(ఎం) మార్చి 16 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీకి చెందిన సోలిపురం రామనర్సింహ రెడ్డి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ మృతుడి కుటుంబాని పరామర్శించి మృతుడి పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, నాయకులు పల్లెర్ల మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లా రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి శంకర్ రెడ్డి, దొంతరబోయిన భాస్కర్, దిగొజు నర్సింహా చారి, రంగ స్వామి, శ్రీను, బొబ్బలి అంజిరెడ్డి, కోరే మల్లేశం, ఆలెటి నరసింహ, వెల్మెకన్నె సత్య నారాయణ,నాగం బుచ్చి రెడ్డి, నోముల యాదగిరి, తొండల అనిల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

## స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యల పట్ల ధర్నా

*రాజాపేట, మార్చి 16 ప్రభాతవార్త:*

తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను, స్థానాన్ని అవమానపరిచే విధంగా అసెంబ్లీ సాక్షి గా మాట్లాడిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను ఆదివారం రాజపేట మండల కేంద్రంలో దగ్ధం చేస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్ వికల్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ లు మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారన్నారు. గతంలో ఎమ్మెల్యే సంపత్ కుమార్ ని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేశారని, లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ తెలంగాణకు వచ్చి కేసీఆర్ అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని, దళిత ముఖ్యమంత్రి చేస్తానని, మూడేకరాల భూమి ఇస్తానని మోసం చేశారని విమర్శించారు. ఇలా అనేక రకాలుగా దళితులను మోసం చేశారని మహేందర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, నమిల కేదారి, రంగ నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు.



## ఘనంగా శ్రీరామలింగేశ్వరస్వామి రథోత్సవం

...పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**చండూరు రూరల్,16మార్చి,ప్రభాతవార్త:** చండూరు మండలంలోని శ్రీరామలింగేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వాదం అందించారు. అనంతరం వేదమంత్రాల మధ్య స్వామివారి రథాన్ని లాగి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ రామ లింగేశ్వరస్వామి దయవల్ల ఈ ప్రాంతం అంతా పచ్చని పంటలతో, ప్రజలు సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన స్వామివారి కృపకు పాత్రుడనై ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, ఆలయ చైర్మన్ గున్‌రెడ్డి రమ్య రామలింగారెడ్డి, నాయకులు పల్లె వెంకన్న, దోటి వెంకన్న, నల్లగంటి మల్లేష్, ఆలయ కమిటీ సభ్యులు, దేవాలయకార్యనిర్వహణాధికారి నాగిరెడ్డి, భక్తులుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.






## రేషన్ బియ్యం అమ్మితే చర్యలు తప్పవు

...మాచన రఘునందన్

**చింతపల్లి,16మార్చి,ప్రభాతవార్త:** జాతీయ ఉత్పత్తి పథకం ద్వారా లభిస్తున్న రేషన్ బియ్యంను షాపుల యాజమాన్యులు అమ్మితే చట్టరీత్యా చర్యలు తప్పవని పౌరసరఫరాల శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ డిప్యూటి తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. ఆదివాంర చింతపల్లిలో పలు కిరాణ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ ఒకవేళ కిరణా దుకాణాలు రేషన్ బియ్యం దందాకు కేరాఫ్ అడ్రస్‌గా మారితే ఆయా దుకాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. రేషన్ బియ్యం దందా చేసి అనవసరంగా అప్రతిష్టపాలయ్యేకంటే "మేము రేషన్ బియ్యం కొనం, అమ్మము" అని బోర్డు పెట్టుకునే పరిస్థితికొనితెచ్చుకోవద్దని ఆయన హెచ్చరించారు. కిరాణా షాపుల్లో రేషన్ బియ్యంను కొని అమ్ముతున్నారనే ఫిర్యాదులు వస్తే ఆయా అనుమానిత దుకాణాలపై తనిఖీలు, దాడులు చేసి కాంటాను, స్టాక్‌ను సీజ్ చేస్తామని రఘునందన్ హెచ్చరించారు.



# యువత వ్యాపార రంగంలో ఎదగాలి

...ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి,16మార్చి,ప్రభాతవార్త:** యువత వ్యాపార రంగంలో అభివృద్ధి చెందాలని దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ కాంప్లెక్స్‌లో పోలగోని రమేష్ గౌడ్, మూడావత్ లక్‌పతిలు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ ట్రేడర్స్ పెయింట్స్, హార్డ్‌వేర్ షాపును ఎమ్మెల్యే మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు అభిరుచి ఉన్న వ్యాపార రంగాలలో కూడా స్వయం సమృద్ధి సాధించాలని అన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసిల కోసం స్వయం సమృద్ధి సబ్సిడి పథకాలను ప్రారంభించిందని, అర్హత ఉన్నవారు ధరఖాస్తు చేసుకొని వ్యాపార రంగంలో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మాజీ ఎంపిపిలు దూదిపాలరేఖ శ్రీధర్‌రెడ్డి, కోట్ల జగదీష్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్, అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, పంది శ్రీను, నరేష్‌గౌడ్, ఆంజనేయులు, అంజిగౌడ్, శివ, సుధీర్, చక్రవర్తి, ఎల్లేష్, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.



## విమాన రథోత్సవంలో స్వామివారి కానుకలు రూ2,88,828

*చండూరురూరల్,16మార్చి,ప్రభాతవార్త:*

చండూరు మండలంలో గల తుమ్మలపల్లి గ్రామంలో నిర్వహించిన పెద్ద రథం రామలింగేశ్వరస్వామివారి విమాన రథోత్సవం సందర్భంగా భక్తుల ద్వారా స్వామివారికి కానుకలు, కట్నాలు రూ. 2,88,828 వచ్చినట్లు ఆదివారం ఆలయ చైర్మన్ గున్‌రెడ్డి రమ్య రామలింగారెడ్డి, ఆలయ కార్య నిర్వాహణ అధికారి అంబటి నాగిరెడ్డిల తెలిపారు. అదేవిదంగా గురువారం జరిగి స్వామివారి కళ్యాణంలో భక్తుల కానుకలు 56,476 వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కారువంగా నరసింహాశర్మ, తిరుపతి శర్మ, శంకర్ శర్మ, ధర్మకర్తలు బోయపల్లి రాములు, కురుపాటి వెంకటమ్మ, జిల్లా నరసింహ, కార్యదర్శి ఎస్ ప్రసన్నబాబు, నల్లగొండ సహాయ కమీషన్ కార్యాలయనుండి సంతోష్‌రెడ్డి పాల్గొన్నారు.

## సైదులుగౌడ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, మార్చి 16, ప్రభాతవార్త*



కట్టంగూర్ మండలకేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు ఐతగోని సునీత భర్త, ప్రముఖ క్రికెటర్, సామాజిక సేవకుడు ఐతగోని సైదులు గౌడ్ జన్మదిన వేడుకలకు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి సైదులు గౌడ్ చే కేక్ కట్ చేయించి, శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాలనరసింహగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అంతటి శ్రీను, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చౌగోని జనార్దన్ గౌడ్, రాచకొండ యాదయ్యగౌడ్, మాజీ వార్డు సభ్యులు రెడ్డిపల్లి మనోహర్, మునుగోటి ఉత్తరయ్య, అంతటి నగేష్ గౌడ్, నాయకులు పోగుల శ్రీను గౌడ్, గాదెపాక కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సింగరాజుపల్లిలో చలివేంద్రం ప్రారంభం

*డిండి, మార్చి 16, ప్రభాతవార్త*




డిండి మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో వేసవి కాలం ప్రారంభంలోనే ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ఆదివారం గ్రామంలోని యంగ్ డైనమిక్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, అలాగే తాగునీటిని వృధా చేయకుండ నీటి ప్రాధాన్యతను తెలియజేసి నీటి వృధాను. అరికట్టడం వంటి విషయాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డైనమిక్ యూత్ సభ్యులు తీసుకున్న ఈ చొరవను గ్రామ ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువత, గ్రామ పెద్దలు, మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఈ నెల 24,25,26 తేదీలలో జరిగే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలి

జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

**కట్టంగూర్, మార్చి 16, ప్రభాత వార్త** ఈ నెల 24,25,26 తేదీలలో జరిగే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. కట్టంగూరు మండల కేంద్రం లో అమరవీరుల స్మారక భవనం లో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సందర్భంగా ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలో సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమం నిర్వహణలో భాగంగా అన్ని గ్రామాలలో వచ్చిన స్థానిక సమస్యలపై పరిష్కరించాలని ఈ నెల 24,25,26 తేదీలలో జరిగే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలనీ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికలు సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఇండ్లు, భూ సమస్యలు, సాగు త్రాగు నీరు, రోడ్లు తదితర అన్ని సమస్యలపై పోరుబాట కార్యక్రమం ద్వారా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, చిలుముల రామస్వామి, జాల రమేష్, కట్ట బక్కయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, గడగోజు రవీంద్రాచారి, చిలుకూరు సైదులు, ఉట్కూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ఎండిపోయిన వరి పొలాలకు నష్ట పరిహారం ఇవ్వాలి

### సిపిఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్

**నకిరేకల్ ప్రభాతవార్త మార్చి 16** నకిరేకల్ మండలం నోముల గ్రామంలో పోరుబాట లో భాగంగా సర్వే నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట గౌడ్ మాట్లాడుతూ ఈ గ్రామంలో మిషన్ భగీరథ తాగునీరు రాక గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న వాటర్ ప్లాంట్ వద్ద త్రాగునీరు ఖరీదు చేసి తాగుతున్నారు ఈ గ్రామం అన్ని బజార్లలో మరియు ఇంటింటికి మిషన్ భగీరథ కనెక్షను ఇచ్చినారు కానీ టెస్టింగ్ కూడా నోచుకోని పరిస్థితి ఏర్పడినది ముఖ్యంగా కనకదుర్గమ్మ గుడి వెనుక భాగంలో మిషన్ భగీరథ కు సంబంధించిన ఓవర్ హెడ్ ట్యాంక్ 1.20 లక్ష లీటర్ల కెపాసిటీతో ట్యాంకిని నిర్మాణం ఐదు సంవత్సరాల క్రితమే పూర్తి చేసినారు కానీ అట్టి మిషన్ భగీరథ ట్యాంక్ నుండి వాటర్ సప్లై కావడం లేదు మరియు గ్రామములో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వితంతు వికలాంగులకు ఒంటరి మహిళలకు అర్హులైన వారందరికీ ఇవ్వాలి ముఖ్యంగా ఆ గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేయుచున్నారు ప్రభుత్వం అమలు చేస్తానని వాగ్దానం ఇచ్చిన ఆరు గ్యారెంటీలని అమలు చేయాలని మరియు అదే గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి రైతుల పొలాలు ఎండిపోవుచున్నాయి నోముల గ్రామం నుండి ఎస్ ఎల్ బి సి కెనాల్ పోవుచున్నది అట్టి కాల్వకు 200 మీటర్ల దూరంలో గ్రామంలో పేదరాశి కుంట అనే చెరువు ఉన్నది



సర్వేనెంబర్ 172 లో 24 ఎకరాల 30 గుంటల భూమి తో ఉన్నది ఇట్టి చెరువును దీ 51 కెనాల్ ద్వారా రిజర్వాయర్ చేసినట్లయితే ఈ యొక్క కుంట కింద 90 నుండి 100 ఎకరాల భూమి సేద్యం చేసుకుంటున్నా రైతులకు ఉపయోగపడుతుంది భూగర్భ జలాలు పెరుగును బోర్లు బావులలో నీరు లభించునని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వెంటనే ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మండల కమిటీ సభ్యులు ఎరుకల అంజయ్య శాఖ కార్యదర్శి గ్యార సైదులు మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య జోహార వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు




# అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి సందర్భంగా నివాళులు

### కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు తేలుకుంట్ల రాజు



**నకిరేకల్ . ప్రభాతవార్త .మార్చి 16** వాసవి క్లబ్ మరియు వాసవి కపుల్స్ క్లబ్ నకిరేకల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం నాడు అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి కార్యక్రమం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల గుడిపాడు ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసుకొని వారి ప్రాణ త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు గుడిపాటి రవి ప్రధాన కార్యదర్శి వజ్ర పు సంతోష్ కుమార్ కోశాధికారి రేపాల మనోజ్ కుమార్ అధ్యక్షులు కపుల్స్ క్లబ్ అధ్యక్షుడు తేలుకుంట్ల రాజు వైస్ ప్రెసిడెంట్ బాలాజీ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దేవరశెట్టి సత్యనారాయణ జిల్లా అధికారి శివకోటి ఆంజనేయులు గుప్త జోన్ చైర్మన్ గుండా నరేందర్ మరియు కాపుల్స్ క్లబ్ సభ్యులు ఉప్పర సంతోష్ కుమార్ బచ్చు శ్రీనివాస్ తదితరులు పాల్గొని అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు బహుకరించడం జరిగింది

# రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి

పంటలు ఎండిన రైతులకు ఎకరాకు రూ.50వేలు పరిహారమివ్వాలి
మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై సస్పెన్షన్ అప్రజాస్వామికం
నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**చిట్యాల రూరల్, మార్చ్ 16, ప్రభాతవార్త :** సాగునీరందక పంటలు ఎండి నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం ఎకరానికి రూ.50 వేలు చొప్పున నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో ఎండిపోయిన వరిపంట పొలాలను ఆయన ఆదివారం పరిశీలించారు. స్థానిక రైతులతో మాట్లాడి సాగునీటి ఇబ్బందులు, పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని, సాగు నీరందక పచ్చని పంట పొలాలు కళ్ల ముందే ఎండిపోయి రైతులు తల్లడిల్లుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతుందని వాపోయారు. రైతులు కష్టపడి పండిస్తున్న పంటలకు సాగునీరందక పొలాలు ఎండిపోవడంతో పలువురు కొందరు రైతులు పశువులను మేపుతుండగా మరికొందరు ట్యాంకర్లతో నీటిని అందించి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని వెల్లడించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పాడి పంటలతో సంతోషంగా ఉన్న రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బీడు భూములుగా మార్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతులు తమ పంటలను తామే, కాల్చుకునే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హామీలపై ప్రశ్నిస్తే సభాపతిని దిక్కరించి మాట్లాడారని ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం అని, వెంటనే సస్పెన్షన్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల గొంతు నొక్కేందుకు సస్పెన్షన్ చేస్తుందన ఆరోపించారు. తెలంగాణ సమాజమంతా చూస్తోందని.. ప్రజాక్షేత్రంలో రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు జుగుప్సాకరమని, సీఎం హోదాను దిగజార్చేలా రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. పరిపాలన చేయడం మైక్‌ల ముందు మాటలు మాట్లాడినంత సులభం కాదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగానికి సిద్ధపడిన కేసీఆర్ చావు కోరుకునే నీచ బుద్ధి కలిగిన కుసంస్కారివైన నీ మొహం చూడటానికి కేసీఆర్ అసెంబ్లీ రావాలా..? నీ చేతకాని పరిపాలన, మీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి కేసీఆర్ సైనికులుగా మేము సరిపోతాం.. త్వరలోనే ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాచకొండ కిష్టయ్య, కొలను వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అరూరి శ్రీశైలం, బీఆర్ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు కొలను సతీష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు దేవరపల్లి సత్తిరెడ్డి, రైబస మండల మాజీ అధ్యక్షుడు దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఆంజనేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ బొంతల సుధాకర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు పైళ్ల రఘుమారెడ్డి నాయకులు దేవిరెడ్డి సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సేవలను అందించాలి

*నార్కట్‌పల్లి ప్రబాతవార్త మార్చి 16*



ఏ వ్యాపారమైనా నాణ్యమైన సేవలను అందించడంతో పాటు అందరితో సఖ్యతగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. ఆదివారం మండలంలోని అమ్మనబోల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన "సాంబశివ వెబ్రిడ్జ్"ను ఆయన ప్రారంభించి నిర్వాహ కులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్,

# వైస్ చైర్మెన్‌ను పరామర్శించిన నాయకులు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మార్చి 16*

నార్కెట్‌పల్లి పట్టణానికి చెందిన చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చెర్మెన్ ఐతరాజు యాదయ్య ప్రమాదవశాత్తు గాయపడి విశ్రాంతి తీసుకుంటుండగా పట్టణ నాయకులు ఆదివారం ఆయన ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థతిని అడిగి తెలుసుకున్నారు.త్వరలోనే కోలుకుంటారని మనోధైర్యాన్ని కల్పించారు.పరామర్శించిన వారిలో నాయకులు పుల్లెంల అచ్చాలు,సట్టు సత్తయ్య,లింగాల రాములు,మిర్యాల రాములు,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్,ప్రజ్ఞపురం సత్యనారాయణ,జొన్నలగడ్డ



రాజశేఖర్,మామిడి సుధాకర్ రెడ్డి,గొలుసుల చందు, ముంత సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణం కై నిధుల కోసం కేంద్రమంత్రికి వినతి

*మల్యాల, ప్రభాతవార్త*

మల్యాల మండల కేంద్రంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఆదివారం కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ని మల్యాల గ్రామ విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులు కరీంనగర్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు, ఇందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి నిధులు కేటాయించాలని కృషి చేస్తానని హామీ ఇచ్చారు, కార్యక్రమంలో మల్యాల మండలం బిజెపి మాజీ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ కుమార్ తోపాటు విశ్వకర్మ మనుమయా సంఘం సభ్యులు బాసోజీ గోవర్ధన్, కొత్తపల్లి బ్రహ్మాచారి, వెంకటచారి, గంగాధర్ ,రాకేష్ మహేష్, గంగాచారి ,రంజిత్ భాస్కర్, స్వామి ,మహేష్ పాల్గొన్నారు

# వెయ్యి కోట్ల రూపాయల నిధులతో ఏఎమ్ఆర్ పి ప్రధాన కాలువలు, డిస్ట్రిబ్యూటరీల లైనింగ్, మరమ్మతు పనులు





రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీశాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ.ప్రతినిధి.ప్రభాతవార్త మార్చి 16** ఆదివారం అయన ఎ ఎం ఆర్ పి ఆయకట్టు పరిధిలోకి వచ్చే కనగల్ మండల కేంద్రం సమీపం లోని మైల సముద్రం చెరువు వద్ద సాగునీటిని పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఈ సంవత్సరం అన్ని గ్రామాలకు సాగునీటిని ఇవ్వడం జరిగిందని ఏఎం ఆర్ పి కింద సుమారు 2 లక్షల 20,000 ఎకరాలకు గాను ఇప్పటివరకు రెండు లక్షల 15000 ఎకరాలకు సాగునీటిని ఇచ్చామని, అలాగే ప్రస్తుతం సాగులో ఉన్న పంట పొలాలన్నింటికీ పంటకోత వచ్చేవరకు సాగునీటిని అందిస్తామని, అందువల్ల రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. ప్రధాన కాలువ లైనింగ్ చేపట్టేందుకు 850 కోట్లు, మరో 350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల మరమ్మతుకు టెండర్లు పిలవనున్నమని ,లైనింగ్ కార్యక్రమం 6 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ లో కంప చెట్లు తొలగించేందుకు తన సొంత నిధులతో 90 లక్షలు వేచ్చించి తొలగించడం జరిగిందని తెలిపారు. రైతులు కాలువలకు గండి కొట్టడం, మోటర్లు పెట్టడం వంటివి చేయవద్దని, ఆయకట్టు చివరి వరకు సాగునీటిని అందించేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ సహ కరించాలని, అప్పుడే చివరి భూములకు సాగునీరు అందుతుందని అన్నారు. ఆయకట్టు చివరిలో ఉన్న భూములకు సాగునీటిని అందించడంతో పాటు, పైన ఉన్న భూములలో రైతులు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం తరఫున ఉపాధి హామీ పథకం కింద ఫామ్ పాండ్ల నిర్మాణాన్ని చేపట్టనున్నామని వెల్లడించారు. ఇందుకు ఉపాధి హామీ పథకం కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ఫామ్ పాండ్ల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరిగి రైతుల బోర్లలో నీటి మట్టాలు పెరుగుతాయని అన్నారు. అలాగే వ్యక్తిగతంగా నీటి నిల్వ కట్టడాలతో పాటు ,ఇడ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకునే ముందుకొచ్చే వారికి ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేయడం జరుగుతుందని, దీనిని సద్వి నియోగం చేసుకోవాల్సిందిగా ఆయన రైతులకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మైల సముద్రం చెరువు ద్వారా గత సంవత్సరం ఒక ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, ఈ సంవత్సరం 80!! సాగునీటితో నింపామని, తాగునీటితో పాటు, సాగునీటికి ఇప్పుడు ఇబ్బంది లేదని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మైల సముద్రం తూమును, నీటి సరఫరాను పరిశీలించారు. అనంతరం డి 25 కాలువను,6 ఎల్ కాలువను పరిశీలించి అక్కడ రైతులతో ముఖాముఖి మాట్లాడి కాల్వ చివరి భూముల వరకు సాగునీరు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు .ఎక్కడ పంటలు ఎండిపోవడం లేదని రైతుల ద్వారా నిర్ధారించుకున్నారు. ఈనెల 28 న సుమారు 74 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పునుగోడు, నర్సింగ్ బట్ల ,కంచనపల్లి, బక్కసాయికుంట 4 కొత్త లిఫ్టులకు, అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయ అదనపు భవనాల నిర్మాణానికి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఇరిగేషన్ ఇంజనీర్లు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిపిఓ వెంకయ్య ,ఇరిగేషన్, వ్యవసాయ, పోలీస్ , రెవెన్యూ, తదితర అధికారులు ఉన్నారు

## ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నల్లగొండ డివిజన్ కమిటీ ల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

### భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు జరుపుకోవాలి

### మాజీ నాయకులు యం.డి.సలీం



**నల్గొండ. ప్రభాతవార్త .మార్చి 16** భారత విద్యార్థి ఫెడరేషన్ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య భవనంలో ఇఫ్తార్ విందు నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో హషం మాజీఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు యం.డి. సలీం ముఖ్య అతిథిగా హాజరైన హజరై మాట్లాడుతూ విద్యార్థి యువజన సంఘాలు కేవలం సమస్యల కోసమే కాకుండా ఇలాంటి కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఉండాలని రంజాన్ మాసంలో ఉపవాసం ఉంటున్న మైనార్టీ సోదరులకు ఇలాంటి ఇఫ్తార్ విందులు పెట్టడం ఎంతో మంచిది అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశంలో లౌకిక దేశంగా చూడకుండా కేవలం భారతదేశాన్ని హిందూ దేశంగా మార్చడం కోసం కంకణంగట్టుకుందని అన్నారు. భారతదేశంలో హిందూ ముస్లిం సిక్కు సాయి హంసే బోలో భాయి భాయి అంటూ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ముందుకు పోవాలని అన్నారు. భారతదేశంలో కులాలు వేరైనా మతాలు వేరైనా ప్రాంతాలు వేరైనా అందరం దేశ సమైక్యత కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. మా దేహముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వమంటూ విద్యార్థి యువజన నాయకులు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా విద్యార్థి యువజన ఉద్యమాలను మరింత ముందుకు తీసుకుపోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు లక్షీ ్ర నారాయణ మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు దండంపల్లి సత్తది।గిగీయ్య నాయకులు రవి మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సభ్యులు కోట్ల అశోక్ రెడ్డి శీనీ। నల్లగొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ ఖమ్మంపాటి శంకర్దీన్త్రీ। జిల్లా సహాయ కార్యదర్శి గుండాల నరేష్ పట్టణ అధ్యక్షుడు పాలాదీ కార్తీక్ ,శీనీ। నల్లగొండ డివిజన్ అధ్యక్షా కార్యదర్శులు ఎం.ఏ సైఫ్ మారుపాక కిరణ్ , సాయి తదితరులు పాల్గొన్నారు

## ఆత్మీయునికి అభినందనలు తెలిపిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నార్కట్పల్లి ప్రభాతవార్త మార్చి 16** తన ఆత్మీయుడు వ్యాపారాన్ని ప్రారంభిస్తున్నాడని తెలిసి స్వయంగా విచ్చేసి షాపును ప్రారంభించి అభినందనలు తెలిపి ఆనందాన్ని కలిగించడంతో నేనున్నాననే ధైర్యాన్ని ఇచ్చారు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.నార్కెట్పల్లి మండల కేంద్రంలో దయాకర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన వేదాక్షి ట్రేడర్స్ షాపును ఆదివారం ఆయన స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంతో కలిసి ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా షాపు నిర్వాహకులు ఎంతో ఆనందంతో ఆయనను ఘనంగా సత్కరించారు.అనంతరం శ్రీ బాలాజీ ట్రేడర్స్ షాపును కూడా ఆయన ప్రారంభించి శుభాకాంక్షలు తెలియంజేశారం. తవు ఆత్మీయులను ఎన్నడూ వెన్నుతట్టి ప్రోత్సహించే నాయకులు కోమటిరెడ్డి సోదరులని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. కార్యక్రమంలో మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి,పట్టణ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్,నాయకులు వడ్డె భూపాల్ రెడ్డి,రాధారపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.






## కొండమల్లేపల్లి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తాం

...ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి,16మార్చి,ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలన్నదే తన కర్తవ్యంఅన్నారు.మండలంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని జానిగాని తండాలో ఆదివారం రూ.20లక్షల వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. కొండమల్లేపల్లి గ్రామ ప్రజల మంచినీటి సౌకర్యంకోసం 15.లక్షలతో నూతన పైప్లైన్ నిర్మాణం ప్రారంభం,గ్రామ పంచాయతీలో వివిద వార్డుల్లో రూ.90లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొండమల్లేపల్లిలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని,ప్రతి గ్రామానికి ,వాడకు సిసి రోడ్ల నిర్మాణం,అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణపనులు చేపడతామని అన్నారు.దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పాలనలో గ్రామాలకు మహర్ధశ వచ్చిందన్నారు.రాష్ట్రంలో గత పాలకుల చేతుల్లో నిరాధరణకు ,నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందని,గ్రామాభివృద్ధికోసం ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి,నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ఖాన్,మాజి ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్రెడ్డి,కోట్ల జగదీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ,పిఏసిఎస్ చైర్మన్ డా.దూదిపాల వేణుధర్రెడ్డి,నాయిని ప్రభాకర్రెడ్డి,ఎంపిడివో బాలరాజు రెడ్డి, పిఆర్డిఈ జీవన్సింగ్,పిఆర్ఏఈ ఇందిర,ఈవో డాకు నాయక్,మాజి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,మాజీ జెడ్పీటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, పట్టణ అధ్యక్షులు ఖైసర్ఖాన్,మాజీ సింగిల్విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్,మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,అబ్బనబోయిన శ్రీనివాస్ యాదవ్,బోడిగె శంకర్ గౌడ్,విప్పలపల్లి జితేందర్ యాదవ్, సురేందర్రెడ్డి, నజీర్,మౌలానా,తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యను పరమార్శించిన మార్కెట్ డైరెక్టర్లు

***నార్కట్పల్లి,ప్రభాతవార్త మార్చి 16***

చిట్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నార్కట్పల్లి పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐత రాజు యాదయ్య ప్రమాదవశాత్తు గాయపడి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసుకున్న చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మరియు స్థానిక నాయకులు ఆదివారం ఆయన నివాసానికి వెళ్ళి యాదయ్యను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు.పరామర్శించిన వారిలో డైరెక్టర్లు తొడుచు వీరయ్య, ధార యాదయ్య, విశ్రాంత ఉద్యోగస్థులు రాధారపు బిక్షపతి,గర్దాసు కేశవులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పన్నాల యాదగిరి రెడ్డి తదితరులు ఉన్నారు.

## దళితుల్లో చిచ్చుపెట్టేందుకు వర్గీకరణ

**-మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి**

*మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు ఆధ్వర్యంలో ఈనెల 19న నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోనిఫ్లైఓవర్ సమీపంలో గల లక్ష్మికళ్యాణ మండపంలో నిర్వహిస్తున్న మాల మహానాడు మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి అన్నారు. ఆదివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాధ్గుల శ్రీనివాస్‌తో కలిసి ఆయన మాట్లాడుతూ ఆత్మ గౌరవ సభ ఉదయం 11గంటలకు ప్రారంభమై4గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ సభకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా రానున్నట్లు తెలిపారు.అగ్రవర్ణ పార్టీల మాటలను నమ్మి ఐక్యంగా ఉన్న దళితుల్లో చిచ్చుపెట్టేందుకు వర్గీకరణ అంటూ మొదలు పెట్టారని, వర్గీకరణ అనేది జాతీయ సమస్య అని, రాజ్యాంగ సవరణ జరగకుండావర్గీకరణ సాధ్యపడదన్నారు. ఆర్టికల్ 341, 16(4)లను సవరించాలంటే పార్లమెంట్ సమయంలో ప్రత్యేక తీర్మానంచేయాలని, ఆ బిల్లులను దేశంలోని సగం రాష్ట్రాలు ఉభయ సభలలో ఆమోదిస్తేనే, ఆ బిల్లు పార్లమెంట్‌లో పాస్ అవుతుందని, ఐక్యంగాఉన్న దళితుల మధ్య విభజన పేరిట చిచ్చుపెట్టి



పాలకులు లబ్దిపొందాలని చూస్తున్నారన్నారు. తెలంగాణలో మాలల కంటే మాదిగలేఅత్యధిక ప్రయోజనాలు పొందారన్నారు. ఈ విషయం ఉషా మెహ్రాకమిషన్ తేల్చి చెప్పిందన్నారు. ఇప్పటికైనా దళితులంతా ఐక్యంగాఉండి, ప్రైవేట్ రంగంలో, న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్ల కల్పన, జనాభా అనుగుణంగా 30శాతం రిజర్వేషన్ల పెంపు తదితర సమస్యలపై ఐక్యంగా పోరాడేందుకు కలిసి రావాలన్నారు. ఆత్మగౌరవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు కోడిరెక్క శౌరి, మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొప్పని నగేష్, మాలమహానాడు విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి సురేష్, డివిజన్ నాయకులు నాగటి గిరి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పెరుమాళ్ల ధనమ్మ, సామా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ని సద్వినియోగం చేసుకోవాలి

*ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)*



నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించే పోలీస్ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని జిల్లా ఎస్పీ కె.నరసింహా తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలీస్ గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాధితులు సమస్యలపై ఫిర్యాదు చేసుకోవచ్చన్నారు.

## మోతె తహసిల్దార్ తో పాటు ఏడుగురు రిమాండ్

*మోతె.. మార్చి 16 ప్రభాతవార్త.*

మోతె మండల తహసిల్దార్ కార్యాలయంలో పహనిల ట్యాంపరింగ్ వ్యవహారంలో తహసిల్దార్ తో పాటు ఇద్దరు ఆర్ ఐ లు, మీ సేవ నిర్వాహకుడు, కంప్యూటర్ ఆపరేటర్ సహ ఏడుగురిని 14 రోజుల రిమాండ్ చేసినట్లు స్థానిక ఎస్సై యాదవేందర్ రెడ్డి ఆదివారం తెలిపారు. ఇద్దరు మహిళ అధికారులను నల్లగొండ సబ్ జైలుకు తరలించినట్లు తెలిపారు. మండల తాసిల్దార్ కార్యాలయం లో పహనిలా ట్యాంపరింగ్ వ్యవహారంలో 11 మంది నకిలీ రైతులను గుర్తించిన సంగతి తెలిసిందే ఈ వ్యవహారంలో దాదాపు 21 మంది నిందితులుగా గుర్తించినట్లు తెలిపారు.

## వాసవి క్లబ్, వాసవి వనితా లెజెండ్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం

**- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పులిహోర, చక్కెర పొంగలి పంపిణీ**

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 16 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన వాసవి క్లబ్, వాసవి వనితా లెజెండ్ క్లబ్ ల ఆధ్వర్యంలో ఆదివారం వేసవిలో ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు దాతల సహకారంతో చలివేంద్రాన్ని సూర్యాపేట జిల్లా వాసవి గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ప్రారంభించారు. అలాగే 250 మందికి తెలుగు రాష్ట్రంసాధించేందుకు అమరులైన పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని పులిహోర, చక్కెర పొంగలి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఏర్పడటానికి నిరాహార దీక్ష చేసి ప్రాణాలు కోల్పోయి కృషి చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ నాయకులు బిక్కుమళ్ల కృష్ణ, వెంపటి శబరి, వాసవి క్లబ్ పట్టణ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు,ప్రధాన కార్యదర్శి వీరవెల్లి



వెంకటేశ్వర్లు(కొండలు),కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు,వాసవి వనితాక్లబ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝాన్సీ రాణి,ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవళిక,నాయకులు పొలిశెట్టి నర్సింహారావు,గజ్జి ప్రభాకర్,దాసా నాగేశ్వరరావు,ఒరుగంటి నరసింహా రావు,ఊరె వెంకయ్య,గుడిపాటి ప్రవీణ్‌కుమార్,అత్తలూరి నర్సింహారావు,స్వామి గోపి,తిపిరిశెట్టి హరి,పొలిశెట్టి వెంకటేశ్వర్లు,వీరవెల్లి కిరణ్,మాశెట్టి చిరంజీవి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు,కోతి సంపత్‌రెడ్డి,చల్లా నిత్యశ్రీ,పొట్టుముత్తు పద్మావతి,కరాలపాటి ఈశ్వరమ్మ,సోమిశెట్టి స్రవంతి,ఉప్పల సత్యవతి,గౌతమి తదితరులు పాల్గొన్నారు.

## 7వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ వర్గీకరణ దీక్షలు

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 16 ప్రభాతవార్త*





తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు హుజూర్‌నగర్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారం 7వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలకు పద్మశాలీ సంఘం యువ నాయకుడు నరేష్ సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి గల్లా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్గీకరణ ఆమోదం తెలిపిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింతిర్యాల నాగయ్య మాదిగ,పట్టణ ప్రధాన కార్యదర్శి మంద నాగరాజు మాదిగ,కోశాధికారి సోమపంగురవీందర్ మాదిగ,ఎంఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఒగ్గు విశాఖ మాదిగ,నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ,రెడపంగు వెంకటేశ్వర్లు మాదిగ,మీసాల శరత్‌బాబు మాదిగ,గుండెపంగు బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమరజీ పొట్టి శ్రీరాములు జయంతి

*నేరేడుచర్ల మార్చి 16 ప్రభాతవార్త*



ప్రత్యేక తెలుగు రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని నేరేడుచర్లలో ఆదివారం వాసవి వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, వాసవి క్లబ్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ, జిల్లా కోశాధికారి వెంపటి శబరినాథ్, ఆరోగ్య శిబిరాల జిల్లా ఇన్‌చార్జి రాచకొండ శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఐత సుమంత్, కోశాధికారి నకిరేకంటి వంశీ, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణె జ్యోతి, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఊటుకూరి నటరాజ్, మా శెట్టి సైదయ్య, గుంటూరు శ్రీనివాస్, పాల్వాయి గోపాలకృష్ణ, ఒరుగంటి శ్రీనివాస్, కందిబండ రవి, గరిణె వాసు తదితరులు పాల్గొన్నారు

## 5 వ వార్డ్ లో సమస్యలు పరిష్కరించాలి సిపిఎం నాయకులు డిమాండ్

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 16, ప్రభాతవార్త*



: హుజూర్ నగర్ పట్టణంలోని 5 వ వార్డ్ లో గల సుందరయ్య నగర్ వీధిలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి పల్లె వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార పోరుబాట యాత్రలో భాగంగా 5వ వార్డులో ని సమస్యల ను పరిశీలించి నాయకులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో డ్రైనేజీలన్నీ చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసనతో దోమలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మురికి కాలువలు శుభ్రం చేయాలని మున్సిపాలిటీ వారిని ఈ సందర్భంగా కోరారు. మిషన్ భగీరథ త్రాగు నీరు రావట్లేదని త్రాగేందుకు నీరు రాక ఇబ్బందులు పడుతున్నామని వార్డు ప్రజలు తెలిపారు అన్నారు. అంటే ఒక చోట్ల వీధిలైట్లు రావడం లేదని కొన్నిచోట్ల వీధిలైట్లు వేయాల్సి ఉందని చెప్పారు అన్నారు. మున్సిపాలిటీ అధికారులు సంబంధిత వార్డు అధికారి ఈ సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలని ఆయన కోరారు. వార్డులో నిరుపేద కూలీలు ఎక్కువగా ఉన్నారని వారికి ఇండ్లు, ఇళ్లస్థలాలు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపి ఎం నాయకులు దుగ్గి బ్రహ్మం, తురక వీరయ్య, చిన్నం వీర మల్లు, శీలం వెంకన్న, రేపాకుల వీరస్వామి, ఇందిరాల త్రివేణి, పంగా వెంకటి, తురక వెంకన్న, బత్తిని అక్కమ్మ, దాసరి సుభద్ర తురక ముత్తమ్మ, బుద్ధి ప్రియాంక, శీలం సావిత్రి, ఝాన్సీ, గోనెల వెంకటమ్మ, తురక విజయ్, తురక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఎంఆర్ పి ఎస్ రిలే దీక్షలు

*నేరేడుచర్ల మార్చి 16 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగవ రోజు ఆదివారం కూడా కొనసాగాయి. ఎంఆర్ పి ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇన్ చార్జి బచ్చలకూరి ప్రసాద్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఎస్ సి వర్గీకరణ బిల్లు చట్టం లో అమలు అయ్యేంత వరకు గ్రూప్ 1 గ్రూప్, 2 ,గ్రూప్ 3 ఉద్యోగాల నోటిఫికేషన్లు అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. భర్తీ చేసిన ఉద్యోగాలను ఎస్సి సి రిజర్వేషన్ వర్గీకరణకు అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యడవల్లి అరుణ్ , ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య మాదిగ, పట్టణ ఎం ఆర్ పి ఎస్ అధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య, పట్టణ ఉపాధ్యక్షులు ఇంజమూరి వెంకన్న , సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గిరిజన హోలీ పండుగ వేడుకలు

త్రిపురారం. ప్రభాతవార్త.

మండలంలోని పానుగోత్ తండా ( పెద్ద తండా)లో శనివారం తెల్లారు జామున (ఆదివారం ఉదయం) గిరిజనులందరూ ఆనందోత్సవాల మధ్య సంప్రదాయ బద్ధం గా బంజారా హోలీ వేడుకలను నిర్వహించుకున్నారు. ఉమ్మడి రాగడప పాత శివారు ప్రాంతంలోని 14 తండాలు, ఉల్సాయి పాలెం, కాపు వారి గూడెం గ్రామాలకు చెందిన గిరిజనులు బంజారా హోలీ వేడుకలను నాయక్ పాను గోతు నాగు నాయక్, కారోబార్ చిన్న నాయక్ ల ఆధ్వర్యంలో గిరిజన నాయకులు, మహిళలు గత పక్షం రోజుల నుండి హోలీ వేడుక నిర్వహించుకుని గిరిజనసం స్కృతి,సంప్రదాయాన్ని చాటారు. అనంతరం ఆయా తండా నుండి పెద్ద ఎత్తున సేకరించిన కట్టెలతో పెద్ద ఎత్తున హోలీ మంటలు వేసుకొని లింగ వివక్ష, వ యో భే దం లేకుండాసంప్రదాయ నృత్యాలు పాటలతో తమ ఐక్యతను చాటుకున్నారు. ఈ ప్రాంతమంతా పా డీపంటలతో సుభిక్షంగా ఇలా పాపలతో అ స్టా యు



ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. వేడుకల్లో మాజీ ప్రజా ప్రతినిధులు, కుల పెద్దలు యువకులు మహిళలతోపాటు మంగతా నాయక్, వస్రా ం నాయక్, సునీల్ నాయక్, హనుమా, బాలు, సైదానాయక్, నాగు, మాతృనాయక్, రమేష్, మాలోత్ దశరథ నాయక్ తదితరులున్నారు.

# 9:41నిమిషాల్లో 180 బోర్డ్ ల పై వేగంగా పావులు కదుపుతూ చెక్ మేట్ లు

## నారా దేవాన్స్ రికార్డ్ బ్రేక్ చేస్తూ సరికొత్త రికార్డ్

మిర్యాలగూడ మార్చి16 ప్రభాతవార్త

180 చదరంగం బోర్డులపై ఏకధాటిగా.. అత్యంత వేగంగా పావులు కదుపుతూ...కేవలం 9నిముషాల41సెకను లలో







చెక్ మేట్ లు పెట్టి సరికొత్త ప్రపంచ రికార్డును సృష్టించాడు మిర్యాలగూడ పట్టణానికి చెందిన 10 ఏళ్ల చిన్నారి గుండా కార్తికేయ. గతంలో ఇదే సమస్యను 11:59 నిమిషాలలో పరిష్కరించి ప్రపంచ రికార్డు సాధించిన నారా దేవాన్స్ రికాం ర్డును బ్రేక్ చేస్తూ కార్తికేయ ఈ ఘనతను సాధించి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పాడు. నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించాడు. మిర్యాలగూడ పట్టణం లోని మహా టీవీ రిపోర్టర్ గుండా మహేష్,చంద్రకళ దంపతుల కుమారుడైన 10ఏళ్ల కార్తికేయ స్థానిక సంస్కృతి పాఠశాలలో ఐదవ తరగతి విద్యను అభ్యసిస్తున్నాడు. ఆదివారం మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి లో డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాంపిటీషన్ లో ఈ ఘనత సాధించాడు. నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులుగా అంతర్జాతీయ చెస్ క్రీడాకారులు ఆశ, అంకిత్ గౌడ్, అరవింద్ ల సమక్షం లో ఏర్పాటుచేసిన ప్రతిభా పరీక్ష లో 9:41 నిమిషాలలో ఘనత సాధించి సరికొత్త రికార్డు నెలకొల్పాడు. అతని ప్రతిభను గుర్తిస్తూ నోబెల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సంస్థ ధ్రువీకరణ సర్టిఫికెట్,రివార్డు ను అందజేశారు. చిన్నతనం నుండే చెస్ క్రీడపై కార్తికేయ ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ ఆన్లైన్ కోచింగ్ ఇప్పించారు. ఇటీవల మిర్యాలగూడ లో అంతర్జాతీయ చెస్ క్రీడాకారిణి, కోచ్ మాశెట్టి దివ్యశ్రీ ఏర్పాటు చేసిన డైమండ్ చెస్ అకాడమీలో నాలుగు నెలలుగా శిక్షణ పొందుతూ రాటుతేలాడు. ..ఆటతో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాలి బీసీ కమిషన్ సభ్యులు సురేందర్ ఆటతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాలని బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే అత్యంత మేధా సంపత్తితో ఆడే చదరంగంలో ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయను ప్రత్యేకంగా అభినందించారు. ఆటలు మరింత నైపుణ్యం పొంది ప్రపంచ స్థాయి గుర్తింపును పొందాలని ఆకాంక్షి ంచారు. చిన్నారిని ప్రతిభావంతుడి గా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను, కోచ్ దివ్యశ్రీని ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ మాట్లాడుతూ చిన్నారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు అకాడమీ నెలకొల్పిన దివ్యశ్రీని, ప్రపంచ రికార్డు సాధించిన కార్తికేయ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు మాశెట్టి శ్రీనివాస్, గీత, పల్లి రామచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

## ..ఇంటింటి సర్వే లో రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్

మిర్యాలగూడ.మార్చి16 ప్రభాతవార్త



ప్రజా సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు. ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో అరుణ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించిందని అధికారంలోకి వచ్చి వాటిని విస్మరిస్తుందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు కావడం లేదని చెప్పారు. గ్రామాలలో వార్డులలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి భవిష్యత్తులో ప్రజా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం వన్ టౌన్ కార్యదర్శి డా.మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు కౌసల్య, లలిత, అరుణ, రావులమ్మ, లక్షి ్మ, నర్సమ్మ, వీరయ్య, మంగమ్మ తదితరులు

# ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో ఘన సన్మానం

మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవార్త



తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం అధ్వర్యంలో ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గిరిజనముద్దు బిడ్డ కేతావత్ శంకర్‌నాయక్‌ను అదివారం తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు, రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్‌నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భాణావత్ సైదులునాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతినాయక్, మండల విద్యాధికారులు బాలాజీనాయక్, చత్రునాయక్, వెంకన్న, లక్ష్మణ్, ధర్మానాయక్, మంగ్యానాయక్‌టిజియుఎస్ నాయకులు శ్రీనునాయక్, వెంకన్న, రవికాంత్, లోక్య, మోతిరామ్‌లు పూలమాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా శంకర్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు బలహీనవర్గాల అభివృద్ది కోసం నిరంతరం పాటుపడుతానని,గత 30 ఏళ్ల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించినందుకు నాకు ఈ అవకాశం లభించిందన్నారు.

# మిర్యాలగూడ వార్త

# టోల్ ప్లాజా వద్ద తీరనున్న ఇరుకు సమస్య

.మాడుగులపల్లి, మార్చి 16ప్రభాతవార్త



మండల కేంద్రం లోని , నార్కెట్ పల్లి, అద్దంకి, రాష్ట్ర రహదారి (ఎస్ ఎచ్ 2) వద్ద గల టోల్ ప్లాజా ఏర్పాటు జరిగి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికి, టోల్ ప్లాజా సమీపంలో లో నల్గొండ నుండి మిర్యాలగూడ కు వెళ్లే దారి ఇరుకుగా మారడం తో, నల్గొండ నుంచి వచ్చే వాహనాలు టోల్ ప్లాజా వద్ద టోల్ రుసుము చెల్లించిన తరువాత మూడు లైన్ ల నుంచి వచ్చే వాహనాలు ఒకే లైన్ నుంచి వెళ్లాల్సి ఉండడం తో, వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్న దృష్ట్యా, తాజాగా భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించడం తో రోడ్డు విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నట్లు టోల్ సిబ్బంది తెలిపారు.

# మానవత్వం చాటుకున్న గ్రామస్తులు.



మాడుగులపల్లి, మార్చి 16ప్రభాతవార్త

మండలంలోని పాములపాడు గ్రామానికి చెందిన దాసరి నాగరాజు ఇటీవల ఆర్థిక, కుటుంబ సమస్యలతో మరణించగా,కొన్ని సంవత్సరాల క్రితం భార్య అనారోగ్యం చనిపోగా, ఆ నిరుపేద కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు వాళ్ళ నానమ్మ ఆర్థిక ఇబ్బందుల తో సతమత మవుతున్న సందర్భంలో,చిన్నారులకు కొంత ఆర్థికంగా ఆసరాగా ఉంటుందనే సదుద్దేశ్యం తో, గ్రామ మాజీ సర్పంచ్, గ్రామస్తులు చేయి, చేయి కలిపి మొత్తంగా ఒక లక్ష యాభై వేల రూపాయలను దాసరి చందన, త్రివేణి, విగ్నేష్ ల పేర్ల మీద పోస్టపిసులో పిక్స్ డ్ డిపాజిట్ చేసి న రసీదులను, పిల్లల బంధువుల సమక్షంలో అందచేసిన మాజీ సర్పంచ్ యాతం లక్షి ్మ నరేందర్ రెడ్డి. కార్యక్రమం లో, బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చింత కాయల సైదులు యాదవ్ గ్రామస్తులు మొదలగువారున్నారు.

# శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవం

.మాడుగులపల్లి, మార్చి 16ప్రభాతవార్త



మండలంలోని వరి పంటను పండించే రైతులకు పంట దిగుబడులకు అనుగుణంగా, వరి పంట దిగుబడు లకు అనుగుణంగా రైస్ మిల్లుల ప్రాధాన్యత ఎంతైనా ఉందని గుర్తించిన కొందరు మండలంలోని కొత్తగూడెం గ్రామ శివారు లో శ్రీనివాస రైస్ ఇండస్ట్రీస్ ను ఆదివారం నాడు డీ సి సి మాజీ ఉపాధ్యక్షులు చింత కుంట్ల రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ మిర్యాలగూడ మాజీ శాసన సభ్యులు జూలకంటి రంగా రెడ్డి, ముది రెడ్డి సుధాకర్ రెడ్డి గడ్డం ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నట్లు, పరిసర ప్రాంత రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని యాజమాన్యం సూది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుర్రం లింగా రెడ్డి రైతుల, మండల పరిసర ప్రాంత ప్రజలకు తెలిపారు.

## ముకుందాపురం గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా నగేష్

*నేరేడుచర్ల మార్చి 16 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలం ముకుందపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఎస్ సిసెల్ అధ్యక్షుడిగా పల్లె నాగేష్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్ సి సెల్ అధ్యక్షుడు పూట్కూరి భార్గవ్ సైదులుమండల ప్రధాన కార్యదర్శి పెదపంగ అజయ్ లు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఎస్ సిలఅభివృద్ధికి ఈ కమిటీలు ఎంతో దోహదపడతాయని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త, ఎస్ సి సెల్ నాయకులు చురుకుగా పని చెసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముకుందపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పగిడి నవీన్ , ముకుందపురం గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి పల్లె భాస్కర్ పగిడి అఖిల్ మండల యూత్ కార్యదర్శి కాశయ్య , శ్రీను , నాగయ్య , సైదులు సామ్ సోన్ , అంజయ్య , సంపత్ , మహేష్ , గౌతమ్ , నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*నేరేడుచర్ల మార్చి 16 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని నాగార్జున పాఠశాల లో 2001 సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం అత్యంత ఉత్సాహంగా ఘనంగా జరుపుకున్నారు, ఈసందర్భంగా అప్పటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు నాటి అనుభవాలను జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు, అనంతరం అప్పటి ఉపాధ్యాయులను శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమం లో కొణతం నాగిరెడ్డి, పి అశోక్ కుమార్, షేక్ఇస్మాయిల్, మంగారెడ్డి, డి.స్వాతి, జి.శ్రీవల్లి, ఉషా కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## రైతాంగ సంక్షేమం కోసం ప్రభుత్వాలపై రైతు సంఘం రాజీలేని పోరాటం

*హుజూర్ నగర్ టౌన్, మార్చి 16, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం వారి సమస్యలపై చేసే పోరులో తెలంగాణ రాష్ట్ర రైతు సం ఘం అగ్రస్థానంలో ఉందని రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల శ్రీనివాస్ అన్నారు. సూర్యాపే ట జిల్లా రైతు సంఘం నాలుగో మహా సభలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గా కంబాల శ్రీనివాస్ ఎన్నికైన సంద ర్భంగా ఆదివారం సిపిఐ పార్టీ కార్యా లయంలో పలువురు సిపిఐ నాయకు లు ఆయనను శాలువా పూల మాల లతో సన్మానించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు రైతు ల సంక్షేమం అన్ని విధాలుగా అమలు చేసేంతవరకు రైతు సంఘం ఆధ్వర్యం లో ఉద్యమిస్తామన్నారు. ప్రభుత్వం రైతు పండించిన పంటల కు సరైన గిట్టుబాటు ధర ప్రకటించి దాన్ని వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్య దర్శి గుండు వెంకటేశ్వర్లు, జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, యల్లావుల రమేష్, దొంత గాని సత్యనారాయణ,యల్లావుల ఉమ, జక్కుల రమేష్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నేరేడుచర్ల మార్చి 16 ప్రభాతవార్త*

గరిడేపల్లి ఫీడర్ లో మరమ్మతుల చేయుటకు 33/11 కెవి ముకుందాపురం ,33 /1 1 కె.వి తెలగరామయ్య గూడెం సబ్ స్టేషన్ పరిధిలో అన్ని ఫీడర్ల లో ఈనెల 17నసాయంత్రం 400గంటల నుండి సాయంత్రం 600గంటల వరకు విద్యుత్ సరఫరానిలిపివేయబడుతుందని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని నేరేడుచర్ల ట్రాన్స్ కో ఇన్ చార్జ్ పందిరి శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు కోరారు

## అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి ఆర్థిక సహాయం.

*మఠంపల్లి. మార్చి 16 ప్రభాతవార్త.*



మండల కేంద్రానికి చెందిన జి అప్పారావు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో వైద్యం తీసుకుంటున్నాడు విషయం తెలుసుకున్న వివి హైస్కూల్లో పదో తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితులు ఆదివారం వైద్యం తీసుకుంటున్న హాస్పిటల్ కి వెళ్లి వైద్య ఖర్చులకు అప్పారావు భార్య ద్వారా హాస్పిటల్ యాజమాన్యానికి చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో చిలకల శ్రీనివాస్ రెడ్డి సింగిరి కొండ ఉపేందర్ మళ్లీ కంటి బుచ్చయ్య కర్నాటి నాగేందర్ రెడ్డి వేముల శ్రీనివాస్ జూలు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు




## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*మాడుగులపల్లి, మార్చి 16ప్రభాతవార్త*



మండలంలోని పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 199798 సంవత్సరం లో పదవ తరగతి చదివిన విద్యార్థులు, దాదాపు 23 సంవత్సరాల తరువాత కుటుంబ సమేతంగా ఆదివారం నాడు తాము చదువుకున్న పాఠశాల లో కలుసుకొని ఆప్యాయంగా పలకరించుకొని, తమకు విద్యా బుద్దులు నేర్పిన గురువులు వెంకట్ రెడ్డి, జగదీశ్వర్, వెంకటేశ్వర్లు, శంకరయ్య లను, శాలువాలతో ఘనంగా సత్కరించి నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థితిలో స్థిరాపడాలని విద్యార్థులను ఆశీర్వదించారు.

# గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

## సిపిఎం మండలకార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

*హుజూర్‌నగర్ రూరల్,మార్చి16,ప్రభాతవార్త:*



హుజూర్‌నగర్ మండలంలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం మండలకార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. సిపిఎం చేపట్టిన పోరుబాటలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై అధ్యయనం చేసినట్లు చెప్పారు.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ గ్రామాల్లో వీధిలైట్లు వేయటానికి కూడా బడ్జెట్ లేదని ఎవరైనా డొనేట్ చేస్తే వీధిలైట్లు వేస్తామని పంచాయతీ అదికారులు చెప్పటం చొచనీయం అన్నారు.గ్రామంలోని పేదలు ఇండ్లు,ఇండ్లు స్థలాలు ,రేషన్ కార్డులు,పెన్షన్లకోసం దరఖాస్తు చేసుకొని ఉన్నారని అర్హులైన వారందరికి వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని మురికికాలువలు, రోడ్లు శుభ్రం చేయాలని, ఎస్సీకాలనీలో నీళ్లు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని,వెంటనే నీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు . ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 18న తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిద్దిల వెంకటయ్య ,చీకూరి తిరపయ్య,చందాల బిక్షం,అన్నపునేని మాధవరావు,వీరమల్ల చిన్నసాయిలు,రాజాలు,వెంకన్న,మాధవి,నాగమణి,సైదులు,లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణి

*కూసుమంచి, మార్చి 15 (ప్రభాతవార్త)*

: కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య స్వంత ఖర్చులతో అందజేశారు. శనివారం పాఠశాల ఆవరణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. పెండ్ర అంజయ్య గత పదేళ్ళుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణి చేస్తున్నారు. అలాగే గత కొద్ది రోజుల క్రితం పాఠశాల విద్యార్థులందరికి ప్లేట్లు వితరణ చేయగా ఉన్నతగా చదువుతున్న విద్యార్థులకు ఆర్థిక చేయూతను అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ మాట్లాడుతూ జీళ్ళచెరువు పాఠశాల అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నారని అన్నారు. పాఠశాల కోసం కానీ, విద్యార్థుల కోసం ఏదైనా సహాయం కావాలని అడిగితే తక్షణమే స్పందించి సహాయం చేయడంలో పెండ్ర అంజయ్య ముందుంటారని అన్నారు. పెండ్ర అంజయ్య మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన వంతు కృషి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి, జర్నలిస్ట్ కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, ఉపాధ్యాయులు జి.మల్లయ్య, కె. చంద్రశేఖర్, ఎన్. నర్సింహారావు, కె. కృష్ణయ్య, వై పద్మజ, అరుణ, నిరజ, సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి



### కాంగ్రెస్ నాయకుల హస్తముందని ప్రచారం చేయడం సబబు కాదు

*రాజాపేట, మార్చి 16 ప్రభాతవార్త*

రాజపేట మండలం రేణిగుంట, బేగంపేట, చల్లూరు గ్రామాల వాగు నుండి అక్రమ ఇసుక తరలింపు పై చర్యలు తీసుకోవాలని, కాంగ్రెస్ నాయకుల హస్తం ఉన్నదని ప్రచారం చేయడం సబబు కాదని, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొద్దుల నగేష్ అన్నారు. రాజాపేట మండలం రేణికుంట గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో రేణికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేణికుంట, బేగంపేట, చల్లూరు గుండా ప్రవహిస్తున్న గంధమల్ల వాగు పై గత కొద్ది సంవత్సరాలుగా జరుగుతున్నటువంటి ఇసుక అక్రమ రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇసుక మాఫియాలో ఉన్న కొందరు రాజకీయ నాయకులు గత పదవులను అడ్డుపెట్టుకొని యదేచ్ఛగా ఇసుక ఆక్రమణ చేస్తున్నారన్నారు. కొందరు గ్రామస్తులు అడ్డుకున్నప్పటికీ రాజకీయ పలుకుబడి తో బెదిరింపులకు పాల్పడుతున్నారని, బరితెగించి వాగులో ఇసుకను జల్లెడ వేసి సన్న ఇసుకను విక్రయిస్తున్నారని వివరించారు. కొద్ది సంవత్సరాలుగా ఈ ఇసుక మాఫియా నడుస్తున్నప్పటికీ గ్రామా ప్రజలలో అపోహాలు లేపుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని, పెద్ద నాయకులను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని, గ్రామానికి చెందిన కొందరు బిఆర్ఎస్ నాయకులు నేరుగా ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. గతంలో ఎలాంటి ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొన్నని వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ పెద్ద నాయకులపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇసుక మాఫియా పై మట్టి తరలించే వారిపై గ్రామ ప్రజలు అన్ని వర్గాలకు చెందిన ప్రజలు వీటికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం కూడా ఇసుక మాసియాపై కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామంలోని అభివృద్ధి పనులకు గ్రామ ప్రజల అవసరాలకు మాత్రమే ఇసుకకు పర్మిషన్ ఇవ్వవలసిందిగా అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు. ఇకపై ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు గ్రామస్తులు అందరూ ఇసుక మట్టి అక్రమ రవాణాని నిరసిస్తున్నారని, ఇప్పటికైనా అక్రమ రవాణా ఆపకపోతే గ్రామపంచాయతీ ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు.

# కేటీఆర్ ,జగదీశ్వర్ రెడ్డిని ఎమ్మెల్యే పదవుల నుండి బర్తరఫ్ చేయాలి

*తుర్కపల్లి, మార్చి 16 ప్రభాతవార్త*

ఎమ్మెల్యేలు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి లను ఎమ్మెల్యే పదవుల నుండి భర్తరాఫ్ చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్ ని అగౌరవపరుస్తూ దళితుల పట్ల దొర అహంకారం ప్రదర్శిస్తూ అవమానిస్తున్న తీరును రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య ని అకారణంగా తొలగించారని అన్నారు. అసెంబ్లీలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ని అగౌరవపరిచినందుకు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల బొమ్మ దగ్ధం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, ఎలగల రాజయ్య, నాయకులు అయినాల మహేందర్ రెడ్డి ,పట్టు నాయక్, బోరెడ్డి హనుమంత రెడ్డి, పొంగల బాలకృష్ణ, దేవరుప్పల ఐలయ్య, గడ్డమీది నిఖిల్ గౌడ్ సోన్నాయిల రఘు, పాముల రాజు, వీసం రాజయ్య , వల్లపు రమేష్, రామగొని వెంకటేష్ గౌడ్, సురేష్ నాయక్, రాజారాం నాయక్, పని గట్ల సుదర్శన్ గౌడ్, ధూప్ సింగ్ నాయక్, ఎరుకల వెంకటేష్ గౌడ్, బాల మల్లు యాదవ్, విజయ్ నాయక్, తిరుపతి నాయక్, నరేందర్ చాడ , చాడ కరుణాకర్ రెడ్డి ,మన్నె మహేష్, గురు శ్రీశైలం, శ్రీకాంత్ నాయక్, బానోతు మహేష్, హనుమంతు నాయక్, శ్రీనివాస్ నాయక్, సుధాకర్ నాయక్ ,గుర్రాల కనకరాజు, బాలు నాయక్ ,తరుణ్, యాదగిరి, వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# జగదీశ్వర్ రెడ్డి పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

*ఆలేరు మార్చి 16 ప్రభాతవార్త*



ప్రజా సమస్యలపై గొంతెత్తి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపిన మాజి మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్వర రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడం అన్యాయమని, వెంటనే సస్పెన్షన్ ఎత్తివేయాలని బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, లు అన్నారు. అసెంబ్లీలో మాజీమంత్రి,బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని సభనుండి సస్పెన్షన్ .చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బస్టాండ్ ముందు రహదారిపై రాస్తారోకో చేపట్టారు.అనంతరం సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ. అసెంబ్లీ సాక్షి గా ప్రజా సమస్యలను ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని సభ నుండి సస్పెండ్ చేయడం అన్యాయమని అన్నారు. ప్రజా సమస్యలపై గొంతేత్తుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే సభ నుండి బహిష్కరిస్తారా, ప్రజాసమస్యలను శాసనసభలో లేవనెత్తనీయరా అంటూ మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో మాజి సర్పంచులు ఆరుట్ల లక్ష్మీ ్మ ప్రసాద్ రెడ్డి, ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి,జెల్లీ నర్సింహులు, శ్రీకాంత్, మాజీ డైరెక్టర్లు కుండే సంపత్, పత్తి వెంకటేష్, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, పూల శ్రవణ్, దయ్యాల సంపత్, కుత్తటి అంజన్ కుమార్, సారాబ్ సంతోష్, మామిడాల భాను, రామన్, జుకంటి ఉప్పలయ్య,ఎండీ ఫయాజ్,బీదని మధు, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావ్ నోరు అదుపులో పెట్టుకో

# ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెచ్చరిక

*ఆలేరు,మార్చి 16 ప్రభాతవార్త*

నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేకుంటే యాసిడ్ పోసి నోరు కడుగుతానని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారంకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు పై నిప్పులు చెరిగారు.సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పది సంవత్సరాలలో హరీష్ రావ్ మామ కేసీఆర్ ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పుడు మాట్లాడిన మాటలు, భాష మర్చిపోయావా అని ప్రశ్నించారు. కెసిఆర్ ఏమైనా జాతి పిత అనుకుంటున్నావా, బూతు పురాణానికి అంబాసిడర్ కేసీఆర్ అని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజల సొమ్ముతో కట్టిన కాలేశ్వరం కూలిపోగా,కాళేశ్వరం పేరు మీద కోట్ల రూపాయలు దోచుకోలేదా అని కెసిఆర్, హరీష్ రావుల నిర్దేశించి అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న తెలంగాణాను అప్పుల రాష్ట్రం గా చేసి సీఎం రేవంత్ రెడ్డి కి అప్పగించగా ఒక్కొక్కటి గా చక్క దిద్దుతూ రాష్ట్రంలోని సమస్యలను గాడిలో పెడుతుంటే రాద్దాంతం చేస్తున్నారని విమర్శించారు.ఇంకొక సారి సిఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని అన్నారు.తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీష్ రావు ఉప సంహరించుకోవాలని బీర్ల ఐలయ్య డిమాండ్ చేశారు. సమావేశం లో మాజి ఎంపీపీ గందమాల అశోక్, మాజి కౌన్సిలర్ చింతలపణ్ణి సునీత శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, ఎస్ సీ సెల్ కన్వీనర్ నీలం వెంకట స్వామి, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, ఎండీ గౌస్,కాసుల భాస్కర్, మల్లెల శ్రీకాంత్, జెట్టా సిద్దులు తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరి గుట్ట వార్త

# క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



*ఆలేరు మార్చి 16 ప్రభాతవార్త*

మొరిగాడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆలేరు క్రికెట్ క్రీడాకారులకు కీర్తిశేషులు మొరిగాడి నర్సయ్య జ్ఞాపకర్థం టీ షర్ట్స్ లను మాజి మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో పత్తి వెంకటేష్, జింకల రామకృష్ణ, పంతం కృష్ణ,జుకంటి వెంకటేష్, పూల శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



*తుర్కపల్లి ,మార్చి 16 ప్రభాతవార్త*

వావ్తరి పొలం ఎండిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. ఆదివారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండిపోయిన వరి పంట పొలాలను సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు ఎకరాకు 40000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులతో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గడ్డమీది నరసింహ, వెంకటేశం, నాగరాజు, రైతులు అనిల్ కుమార్, వేముల దశరథ, కొండపాక రాములు, గుంటి నరసింహ ,పాల్గొన్నారు

# మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల దిష్టిబోమ్మ దగ్ధం

*మోటకొండూర్ మార్చి 16 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ,కేటీఆర్ లు దళితులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తీవ్రంగా ఖండిస్తూ వారి దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా గంగాపురం మల్లేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళితుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా అమర్యాదగా అవమానపరిచే విధంగా కించపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని,ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదలు మంటగల్పారని మండిపడ్డారు. మర్యాదపూర్వకంగా సభ మర్యాద కాపాడాలని, మరొకసారి దళితుల పట్ల అనుచిత వాఖ్యలు చేస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొంత మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుని రఘునాథరాజు,జిల్లా కార్యదర్శి భూమండ్ల శ్రీనివాస్, యూత్ నాయకులు క్యాసగళ్ళ చందు ,యూత్ అసెంబ్లీ నాయకులు బుగ్గ మహేష్ ,మహిళా నాయకురాలు బోట్ల కవిత , ముత్తిరెడ్డిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నూనె ముంతల సంతోష్, ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు కార్తీక్ ,వర్టూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మోర శ్రీనివాస్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ,బుగ్గ కొమురయ్య, మాజీ ఎంపిటిసి శ్రీను, సంజీవ, మండల్ నాయకులు వంగాల మల్లేష్ ,యూత్ నాయకులు గిరబోయిన మలకయ్య , సీనియర్ నాయకులు కొల్లూరు యాదగిరి, కొల్లూరి రంజిత్ ,బొట్ల నాగులు , దయ్యాల పాండు, జూలికపల్లి రాములు ,భూమండ్ల ఇస్తారి, భూమండల లక్ష్మయ్య ,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారానికి కృషి

### ఘనంగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

సూర్యాపేట పట్టణంలోని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి పనిచేసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ది సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి క్రప్రాకర్ అన్నారు. ఆదివారం నాడు సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కమిటి సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గండూరి క్రప్రాకర్ మాట్లాడుతూ గతంలో అనేక సమస్యల పైన అసోసియేషన్ ఐకమత్యంతో పోరాటం చేసిందని అన్నారు. మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ ల విషయంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాల అసోసియేషన్ లతో కలిసి పనిచేద్దామని అన్నారు. యూనియన్ పాత భవనం అమ్మిన తరువాత కొత్త భవనం కోసం సంవత్సరం పాటు వెదికిన తరువాత నూతన భవనం కొనుగోలు చేసినట్లు చెప్పారు. నూతన భవనం కొనుగోలు మరియు మరమ్మత్తులకు అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయం చేశారని వారందరికి ధన్యవాదములు తెలిపారు. నూతన భవనం కొనుగోలు సందర్భంగా తమకు సహకరించిన సిఎం ఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపార రంగంలో నూతన ప్యాషన్లకు అనుగుణంగా కొత్త స్టాక్ తీసుకుని వచ్చి, తక్కువ లాభాలతో అమ్మే దుకాణాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ప్రస్తుత పోటి ప్రపంచంలో కస్టమర్ లతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వ్యాపారం అభివృద్ధి



చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షులు గా గండూరి క్రప్రాకర్, ఉపాధ్యక్షులుగా గుంటి మధుసూధన్, సాగిరాజు మధుసూదన్, సయ్యద్ షఫి, ప్రధాన కార్యదర్శి శింగిరికొండ ప్రదీప్ కుమార్, ప్రధాన సలహాదారులు గండూరి శంకర్, శింగిరికొండ రవీందర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్, కోశాధికారి అనంతుల రాజేశ్వర్,సహాయ కార్యదర్శి బొమ్మగాని సైదులు, సంయుక్త కార్యదర్శి తెలుకుంట్ల చంద్రశేఖర్, దాసరి రమేష్,పిఆర్ వో పాపని యాదగిరి, కార్యవర్గ సభ్యులు మొరిశెట్టి సత్యనారాయణ, కందిబండ శ్రీను, శ్రీరంగం శ్రీనివాసు, మహేందర్ కర్ ప్రకాష్,కాట్కూర్ సత్యనారాయణ, పెండెం రామమూర్తి,ఈగ దివాకర్, ఈగ శ్రీనివాస్,వజినేపల్లి రామారావు, యలగందుల గౌతమ్, గోలి వెంకటేష్, ఉప్పల నరసింహారావు,అబ్దుల్ జహీర్, మహమ్మద్ జానిపాషా, ఎలగందుల శ్రీనివాస్, బాల్నె క్రాంతి కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# డ్రగ్స్ వద్దు.. ప్రాణమే ముద్దు

..నూతనకల్.. మార్చి 16 ప్రభాతవార్త.

.డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు, నో డ్రగ్స్ సేవ్ లైఫ్, మద్యపానం ధూమపానం, మాదకద్రవ్యాలు వాడటం ఆరోగ్యానికి హానికరం అంటూ కరపత్రాలను పంచుతూ మైక్ సెట్, ఫ్లెక్సీలతో, తన ఒంటిపై నల్ల దుస్తులను నిండుగా ధరిస్తూ దానిపై పుర్రె,ఎముకల చిత్రాలను ఏర్పాటుచేసి వినూతన ప్రచారాన్ని చేపట్టి యువతలో మార్పులు తీసుకురావడానికి అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తూ ఉత్సవాలు,పండుగలు, వారపు సంతలు, ఊరేగింపులు జరుగుతున్న, రద్దీగా ఉన్న ప్రదేశాలకు వెళ్లి తన ప్రచారాన్ని నిర్వహిస్తూ యువతను మేల్కొల్పుతున్నాడు.అతను ఓ ఉపాధ్యాయుడు,సామాజిక కార్యకర్త.ఆయనే మద్దిరాల మండల పరిధిలోని గోరంట్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేయుచున్న రాచకొండ ప్రభాకర్.ఆదివారం మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో సంత జరుగుతున్న సమయంలో అక్కడికి చేరుకుని సంతలో ఉన్న యువకులందరికీ డ్రగ్స్,మత్తు పదార్థాల పై అవగాహన కలిగించే కరపత్రాలను పంచి పెడుతూ, యువతకు తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతను సన్మార్గంలో నడిపించేందుకు తనవంతుగాఈ ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు తెలిపారు.బావి భారత నిర్మాణానికి ఉపయోగపడాల్సిన



యువత పెడదారి వైపు పయనిస్తున్నారని,వారిలో చైతన్యం తీసుకురావడానికే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నానని, భారతీయుడైనందుకు భరతమాత రుణం తీర్చుకునేందుకు దేశంలో గల యువతను చెడు మార్గంలో నడవకుండా మంచి మార్గం వైపు నడిచే ప్రయత్నం చేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులను వేస్తూ దేశాభివృద్ధికి తోడ్పడే విధంగా తన వంతు బాధ్యతను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ యువతలో చైతన్యం తీసుకురావడానికి తన వంతు ప్రయత్నం చేస్తున్నందుకు తనకెంతో గర్వంగా ఉందని వారు తెలిపారు.

# కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభకు తరలి వెళ్ళిన నాయకులు

నూతనకల్.... మార్చి 16 ప్రభాతవార్త.



నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం జరుగుతున్న కృతజ్ఞత సభకు మండల పరిధిలో బక్క హేమ్లు తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి కార్యదర్శి గుగులోత్ కృష్ణా నాయక్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్క పేదవాడికి న్యాయం జరుగుతుందని, అధికారంలోకి వచ్చిన అతి కొద్ది కాలంలోనే అనేక పథకాలను అమలు చేసి చూపించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.తరలి వెళ్లిన వారిలో శంకర్ నాయక్ దామోదర్ నాయక్, వీరన్న నాయక్, తదితరులు తరలి వెళ్లారు

# సామాజిక సేవలను మరింత ప్రోత్సహించాలి

## అధ్యయన సంస్థ చైర్మన్ రాంరెడ్డి

మిర్యాలగూడ, మార్చి 16 ప్రభాతవార్త



వివిధ రంగాల్లో వృత్తులను కొనసాగిస్తూ..పేద వర్గాలకు, అపదలో ఉన్న వారికి భరోసాగానిలుస్తున్న సామాజిక సేవలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సోమేపల్లి సార్మక అధ్యయన సంస్థ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లాలో పలు ప్రాంతాలకు చెందిన పేదలకు అండగా నిలుస్తున్న పలువురు సామాజిక వేత్తలను అదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని లయన్స్‌క్లబ్ భవనంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ ఉద్యోగి మారం శ్రీనివాస్, ప్రభుత్వ ఉపాధ్యాయులుమాలోతు దశరథనాయక్‌తో కలిసి అయన మాట్లాడారు. ఎటువంటి సాయాన్ని లాభాపేక లేకుండా సేవలు అందించడం గొప్ప విషయమన్నారు.

# సూర్యాపేట వార్త

# సిఎంఆర్ చెక్కుల పంపిణి తిరుమలగిరి

మార్చి 16 ప్రభావతవార్త.



తిరుమలగిరి మండలంలోని వెలిశాల గ్రామంలో ఈ మధ్యకాలంలో అనారోగ్యంతో హాస్పిటల్ లో జాయిన్ వారికి ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో గౌడిచర్ల కాంతయ్య గౌడ్ , 60,000 భాస్కర్ ల కు 13000 తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు సహకారం తో చెక్కులు పంపిణి చేసారు ఈ కార్యక్రమం లో, దుపటి సత్తయ్య , ఆకుల విరాసోములు, బొడ్డు సమ్మయ్య, బొడ్డు సంతోష్, చిలుకల లింగయ్య, చిలుకల నర్సయ్య, సట్టు శంకర్ బొమ్మెర యాకన్నా ఆకుల రమేష్ గౌడ్ గౌడిచర్ల చిన్న గౌడ్ కుంభం యాకన్నా హట్టి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే.

తిరుమలగిరి మార్చి 16 ప్రభాతవార్త.



తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామంలో కొడిదలవారు నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొమ్మినేని సతీష్ కుమార్, కారు పోతుల అంజయ్య, దయ యాదవ్, రామ్మూర్తి గౌడ్, వీరన్న, నాయిని ఉపేందర్, వెంకటాచారి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# మల్లెబోయిన వెంకన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నూతనకల్.. మార్చి 16 ప్రభాతవార్త.

.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లెబోయిన వెంకన్న మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని అలుగునూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న మృతి చెందగా వారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మిర్యాల మాజీ సర్పంచ్ మెంచు చక్రయ్య, జిల్లా నాయకులు శ్రీను, కనకటి పల్ల వెంకన్న, గునిగంటి వెంకన్న, కిరణ్ కుమార్, కాస శంకర్,వెంకటమల్లు,యామగాని రమేష్, మండల సీనియర్ నాయకులు మేడిపల్లి అశోక్, సేవాదళ్ అధ్యక్షులు నెల్లుట్ల మహేష్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, అలుగునూర్ గ్రామ శాఖ అధ్యక్షులు బంటు క్రాంతి కుమార్, ఇటికాల కుశలవ, గుండగాని వెంకటయ్య,కోల శివ,వనం లింగయ్య,గుండాగాని సైదులు, కోల నరేష్,బంటు శ్రీను,కోల లింగయ్య,బంటు సత్యనారాయణ,రమేష్, ముత్తయ్య,నాగరాజు,ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ వేలం ప్రకటన

హుజూర్‌నగర్ రూరల్,మార్చి16,ప్రభాతవార్త:

మండలంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో పూజా సామాగ్రి అమ్ముకొనే హక్కు కోసం దేవాదాయశాఖ ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో తుమ్మల వెంకటచలపతి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల17న ఉదయం 10 గంటలకు దేవాదాయశాఖ అదికారులు, ఈవో, గ్రామపెద్దల సమక్షంలో ఆలయ ఆవరణలో నిర్వహించే బహిరంగవేలం లో హిందువులు మాత్రమే పాల్గొనే అవకాశం ఉందన్నారు. ఆసక్తిగలవారు రూ 30 వేలు నగదు రూపంలో వేలం ప్రారంభంలోపు ధరావత్ చెల్లించి పాల్గొనాలని తెలిపారు. వేలం లో పాపు దక్కించున్న వారు 01.04.2025 నుంచి 31.03.2027 వరకు కొబ్బరికాయలు, పూజాసామాగ్రి, పూలు, కూల్ డ్రిం క్స్, బ ొమ్మల ు, వాహనపూజా సామగ్రి విక్రయించుకొనుటకు హక్కులు కలిగి ఉంటారని ఆ ప్రకటనలో తెలిపారు . మరిన్ని వివరాలకు ఆలయం లోని కార్యాలయంలో లేదా 9492358663 లో సంప్రదించాలని కోరారు

# వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రికి వినతి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సింగరేణి వ్యాప్తంగా థర్డ్ పార్టీ కోల్ కాంప్లింగ్ మజ్దూరేర్ కాంట్రాక్టు



కార్మికులుగా పనిచేస్తున్న 103 మంది కాంట్రాక్టు కార్మికులకు 2024 ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన వేతనాలు చెల్లించకపోవడంపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి ఆదివారం వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి యాజమాన్యం ద్వారా టెండర్ పొందిన ప్రభుత్వ రంగ సంస్థ ఈపిటిఆర్ కంపెనీ నుండి సబ్ కాంట్రాక్టు పొందిన కెపిఎస్ కంపెనీలో పని చేస్తున్న కార్మికులకు సంవత్సర కాలంగా వేతనాలు చెల్లించక పోవడం పట్ల కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈపిటిఆర్ కంపెనీ అధికారులను పలు మార్లు సంప్రదించినా స్పందించకపోవడంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రిన్సిపల్ ఆఫ్ ఎంప్లాయర్‌గా వ్యవహరిస్తున్న సింగరేణి అధికారులు కార్మికుల వేతనాలకు సంబంధించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు రూ.15వేల నుంచి రూ.21వేలు వేతనం రావాల్సి ఉండగా కేవలం రూ.3వేలు మాత్రమే చెల్లించారని, మిగిలిన వేతనాన్ని ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని ఈ వినతి ద్వారా కోరారు. కార్మికుల కష్టాలను అర్థం చేసుకుని తగిన చర్యలు తీసుకుని వెంటనే వేతనాలు చెల్లించేందుకు ఈపిటిఆర్ కంపెనీ, కెపిఎస్ కంపెనీ, సింగరేణి అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గందబోయిన భూమయ్య, మిట్టపల్లి సతీష్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పూజాసామగ్రి అమ్మకంకోసం బహిరంగ వేలం ప్రకటన

హుజూర్‌నగర్ రూరల్,మార్చి16,ప్రభాతవార్త:

సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం లోని శ్రీ ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి ఆలయంలో పూజాసామగ్రి అమ్ముకొనే హక్కుకోసం బహిరంగ వేలము నిర్వహిస్తున్నట్లు ఈవో యంపి లక్ష్మణరావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల18 తేదీ ఉదయం11గంటలకు దేవాదాయశాఖ అధికారులు పర్యవేక్షణలో ఆలయచైర్మన్, ధర్మకర్తలమండలి , అర్చక, పాటదారుల సమక్షంలో దేవస్థాన ప్రాంగణములో నిర్వహించనున్నట్లు ఈవో పేర్కొన్నారు. 01.04. 2025నుండి31.03.2025 వరకు కొబ ్బరికాయ అమ్ముకొనే హక్కు అలాగే స్వామి వారికి భక్తులు సమర్పించిన వస్త్రములు, కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కు కొరకు ఒక్కో వేలమునకు రూ 3 వేలు చొప్పున సెక్యూరిటీ డిపాజిట్ ను ముందే చెల్లించాలని తెలిపారు .08.04.2025నుండి16.04.2025 వరకు స్వామి వారి తిరుకళ్యాణ సమయంలో లడ్డూ, పులిహోర ప్రసాదములు విక్రయించుకొనే హక్కు కొరకు రూ 3 వేలు ధరావతు చెల్లించి వేలంలో పాల్గొనాలని ఈవో కోరారు. పూర్తి వివరాల కొరకు దేవస్థాన కార్యాలయ పనివేళలో సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇఫ్తార్ విందు మత సామరస్యాలకు ప్రతీక

## ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్నగౌడ్

హుజూర్‌నగర్ రూరల్,మార్చి16,ప్రభాతవార్త:



పవిత్ర రంజాన్‌మాసం లో ఉపవాస దీక్షలతో ఉండే ముస్లింసోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక అని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధానకార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని మర్రిగూడెం గ్రామంలో నూరానీ మసీదు లో మండలపరిషత్ మాజీ కోఆప్షన్‌మెంబర్ ఎస్‌డి అజ్మతుల్లా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ చేసి ఇఫ్తార్ విందును ప్రారంభించారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింసోదరులకు రోజా విడిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల కార్యనిర్వాహక అధ్యక్షులు దొంగరి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ గుడెపు శ్రీనివాస్, మాజీఎంపీటీసీ మచ్చ వెంకటేశ్వర్లు, మొక్క ఆదినారాయణ, వెంకటనర్సు, యరగాని బిక్షం , యరగాని నరసింహారావు, అనీఫ్, రబ్బాని, ఎస్‌డి జాన్మియా, మొయినుద్దీన్, మీరాసాబ్, గళ్ళ శీను, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.




# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల లో 1989 90 విద్యా సంవత్సరంలో చదువుకున్న 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఓదెల శ్రీ లక్ష్మి క్ష ప్రసన్న ఫంక్షన్ హాల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చదువు నేర్పిన గురువులు ఎర్ల లక్ష్మారెడ్డి, గోలి మల్లయ్య, బొంగోని లింగమూర్తి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు విద్యార్థులందరూ పాఠశాల లో చదివిన సమయంలో నాటి స్మృతులను స్మరించుకున్నారు స్నేహితులందరూ మరోసారి ఇలా అందరం ఒక్క చోటికి చేరడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా వారి బాగోగులు తెలుసుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, మేమొంటోలతో ఘనంగా సత్కరించారు అదేవిధంగా గురువులు విద్యార్థులకు జ్ఞాపకాలు అందజేసినారు అనంతరం గురువులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులను, గురువులను, దేవుళ్లను భక్తితో పూజించడం ఎంతో మంచిదని అదే విధంగా మేము చదువు నేర్పిన విద్యార్థిని విద్యార్థుల యొక్క పిల్లల భవిష్యత్తు కోసం వారిని క్రమశిక్షణతో చదివించడంలో ఒక భాగమని వారు మంచి పేరుతో అభివృద్ధి చెందినప్పుడే తన తల్లిదండ్రులకు గురువులకు ఎంతో పేరు వస్తుందన్నారు. అప్పుడు చదువుకున్న విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని వారి బాగోగులు తెలుసుకోవడం ఎంతో సంతోషదాయకమని వారన్నారు పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఎంతో సందడి చేశారు ఈ కార్యక్రమంలో 45 మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గం వ్యవసాయ రంగంలో అన్ని విధాల ఆదుకుంటా

## ఎస్సారెస్పి పి దేవాదుల ద్వారా తుంగతుర్తి నియోజక వర్గానికి సాగునీరు అందిస్తాం

తుంగతుర్తి. మార్చి16,ప్రభాతవార్త:



దేశంలోనే ఆదర్శవంతంగా ఎస్సీ వర్గీకరణ బిసి కులగణను చేపట్టి సామాజిక న్యాయం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రివర్గ సహచరులదేనని భారీ నీటిపారుదల శాఖ మాత్యులు నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సా మేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిసి కులగణన అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి కి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతాభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దశాబ్దాల కాలంగా ఎన్నో పోరాటాలు చేసిన ఎస్సీ వర్గీకరణ బిసి కులగణనను దేశంలోనే మొట్టమొదటగా అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. అలాగే ఇదే శాసనసభ సమావేశాల్లో అమలు చేసిన వాటికి చట్టం చేసి రూపకల్పన ఇవన్నట్లు మంత్రి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం ఇదే చట్టసభలో అమలు చేయనున్నట్లు మంత్రి అన్నారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గంలో సాగునీటి సౌకర్యం కోసం ఎస్సారెస్పీ కాలువల ద్వారా అలాగే దేవాదుల ద్వారా సాగునీరు అందించే బాధ్యత తనదేనని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ



పథకాలు అలాగే ఎస్సీ వర్గీకరణ బిసి కులగలనా అమల తీరును ప్రజలకు తెలియజేయడానికి రాష్ట్రంలోనే మొట్టమొదటగా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో భారీ బహిరంగ సభ పెట్టిన శాసనసభ్యులు మందుల సా మేల్ అభినందనీయుడని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేయడంలో కృత నిశ్చయంతో ఉందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం అన్ని విధాలా అండగా ఉంటామని అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సా మేల్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటు తనంలో ఉందని రాష్ట్ర మంత్రులు తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపే దిశగా తమకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే కోరిక మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి సాగునీటి రంగానికి నిధులు మంజూరు చేయడం సభలో ఉత్సాహాన్ని నింపింది .అదేవిధంగా చాలాకాలం తర్వాత భారీ బహిరంగ సభలో తుంగతుర్తి ప్రాంతంలో మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడడం కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపింది .సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నలగొండ భువనగిరి పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డిలు అలాగే నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతరావు ఏఐసీసీ మెంబర్ రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూర్యాపేట మార్కెట్ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డిలతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు

# ప్రజల్లో మమేకం అవుతూ సమస్యలు పరిష్కరిస్తున్న శ్రీను బాబు

## నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న తమ్ముడు

మంథని ప్రభాతవార్త:

మంథని నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం



అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తన సమస్యలుగా భావించి వారికి వెన్నుదన్ను గా ఉంటూ ముందుకు నడిపిస్తూ ప్రజల్లో మనోధైర్యం కలిపించడంతో పాటు పార్టీ బలోపేతానికి గ్రామ స్థాయి నుండి కార్యకర్తలను వెన్నంటే నడిపిస్తూ అందరికీ ఆదర్శంగా ఐటీ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు నిలుస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అధికారులతో ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహి స్తు అభివృద్ధి బాటలో రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న తరుణంలో నియోజకవర్గంలో తన లోటు లేకుండా శ్రీధర్ బాబు సోదరుడు శ్రీను బాబు తనదైన శైలిలో అందరిలో ఒకరిగా కలిసిపోతున్నారు. ఒక పక్క పార్టీ ని బలోపేతం చేస్తు మరొక పక్క ప్రజల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తుండటంతో శ్రీను బాబు ప్రజల్లో ప్రత్యేక సంపాదించుకున్నాడు. నియోజకవర్గంలోని ఏ మూలకు ఏ సమస్య వచ్చిన వెంటనే అక్కడికి చేరుకుని ఆ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. వేసవి కాలంలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు. గ్రామాల్లో మంచినీటి సమస్య లేకుండా కృషి చేస్తున్న శ్రీను బాబు కృషీ నీ ప్రజలు అభినందిస్తున్నారు. ఒకపక్క సమస్య ల ను పరిష్కరిస్తూ మరొక పక్క రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే విధంగా గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతం చేయటానికి కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలను సమావేశ పరుస్తూ వారి మధ్య ఐక్యత ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వం స్థానిక సంస్థలను ఎప్పుడు పెట్టిన మంథని నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా శ్రీను బాబు ప్రణాళికలు సిద్ధం చేశారు. దీంట్లో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి లో ప్రజలకు చేరే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేయాలని శ్రీను బాబు తనదైన శైలిలో కార్యకర్త లకు దిశ నిర్దేశం చేశారు. తండ్రికి తగ్గ తనయునిగా , అన్నకు వెన్నంటి నిలిచే తమ్ముగా, ప్రజల్లో ఒకరిగా అంటూ నియోజకవర్గంలోని ప్రతి ఇంటిలో చిన్న కొడుకుగా కలసి పోయిన శ్రీను బాబు ను ప్రజలు ఆదరిస్తూ అక్కున చేర్చుకుంటున్నారు. మంథని నియోజకవర్గం ప్రజల కష్టాల్లో పాలు పంచుకుంటూ, అభివృద్ధి పనుల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను ఏర్పరచుకొని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతూ మూడు పాత్రలు పోషిస్తూ మంత్రి శ్రీధర్ బాబు కు అండగా ఉంటున్న తమ్ముడు శ్రీను బాబు ను ప్రజలు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు అభినందిస్తున్నారు.

# ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

## -దుద్దిల్ల శ్రీను బాబు



మంథని రూరల్ ప్రభాతవార్త:

మండలంలోని అరేంద గ్రామ ములోని శ్రీ బాల విశ్వనాథ స్వామి దేవాలయం ను ఆది వారం ఐటి మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు దర్శిం చుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమంథని నియోజ కవర్గ ప్రజలు ఆయురా రోగ్యా లతో,అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతోఉండాలని ఆన్నారు. అరెంద గ్రామ కాంగ్రెస్ నాయ కులు ఉట్ల అనిల్ రెడ్డి రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అధిక మెజారిటీతో గెలిస్తే 116 కొబ్బరికాయలు మొక్కును తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అలి ప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక స్పృహ తో విజయోస్తు

## -మహిళా సాధనకై గర్జించాలని కొండేల మారుతి

మంథని ప్రభాతవార్త:



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా కళాకారులను విద్యార్థి ఒక అధ్యక్షుడు కొండేల మారుతి ఆధ్వర్యంలో సత్కరించారు. ఆదివారం మంథని విద్యార్థి యువత కార్యాలయంలో షార్ట్ ఫిలిమ్స్ ఆర్టిస్ట్స్ స్కిల్ వృత్తం మహిళా కళాకారులను సన్మాన్నిచారు మంత్రపురి షార్ట్ ఫిల్మ్ సంస్థ నిర్మాణ దర్శకులు రచయిత నారమల్ల కృష్ణ విశిష్ట అతిథి గా పాల్గొనీ మాట్లాడారు. మారుమూల కళాకారుల క్రాంతి రవళి విరాజిల్లేలా విశిష్ట కృషి చేస్తామన్నారు. గౌతమీ కళారవళి మంథని షార్ట్ ఫిల్మ్ మేకర్స్ కళా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ సత్కారం లో సిరి, లత, మోనిక,శ్రీ లక్ష్మి, రవళి, సుమలత తదితరులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పరువురు కళాకారులు పాల్గొన్నారు.

# పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరం

## - మంథని సిఐ రాజు గౌడ్

- కేశనపల్లిలో ప్రజలకు అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త.

శాంతి భద్రతల పరిరక్షణ, నేరాలు, అక్రమ దందాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పోలీసులకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరమని మంథని సిఐ రాజు గౌడ్ అన్నారు. ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో ముత్తారం ఎస్ఐ గోపతి నరేష్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు డయల్ 100, రోడ్డు సేఫ్టీ, సైబర్ క్రైమ్స్, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే నష్టాలు, సిసి కెమరాల ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంథని సిఐ రాజు గౌడ్ మాట్లాడుతూ సాంకేతికత పెరిగిపోతున్న ప్రస్తుత ఈ రోజుల్లో సెల్ ఫోన్ వాడకం పెరగడం కారణంగా సైబర్ నేరాలు కూడా అదే స్థాయిలో రోజుకో వినూత్న రీతిలో జరుగుతున్నాయని, సైబర్ నేరాలపై చాలా మందిలో అవగాహన లేకపోవడంతోనే సైబర్ నేరగాళ్ల మోసాలకు తెగబడుతున్నారని అన్నారు. సైబర్ నేరాలను అవగాహనతోనే నియంత్రించవచ్చని, ప్రతీ ఒక్కరూ సేబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అత్యవసర సమయంలో పోలీసుల సహాయం

# మెరుగైన వైద్యం అందించండి

## కుంభమేళా బాధితున్ని పరామర్శించిన శ్రీను బాబు

రామగిరి ప్రభాతవార్త:



ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరిగిన కుంభమేళకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి కరీంనగర్ రెనే హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల విజయ్ కుమార్ ను ఆదివారం దుద్ధిళ్ళ శ్రీను బాబు పరామర్శించారు. చికిత్స పొందుతున్న విజయ్ కుమార్ కు వారి కుటుంబ సభ్యులను ఉద్దేశించి మీరు అధైర్య పడకండి మీకు అండగా మేము ఉన్నామని భరోసా ఇచ్చారు. విజయ్ కుమార్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునేలా చేయాలని వైద్యులను కోరారు.

# కాంగ్రెస్ నాయకుల పరామర్శ

రామగిరి ప్రభాతవార్త:

యూపీలోని ప్రయాగ్ రాజ్ లో ఇటీవల జరిగిన మహా కుంభమేళకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఫిబ్రవరి 28వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్రంగా గాయపడి కరీంనగర్ రెనే హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన నేరెళ్ల విజయ్ కుమార్ ను ఆదివారం రామగిరి మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. చికిత్స పొందుతున్న విజయ్ కుమార్ ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని కల్పించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. నాయకులు ఎల్లె రామ్మూర్తి, తీగల సమ్మయ్య, వేగోళపు శ్రీనివాస్, తాటి శ్రీనివాస్, నాడెం శ్రీను ఉన్నారు.



# మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ఐటీ మంత్రికి ఆహ్వానం

మంథని రూరల్ ప్రభాతవార్త:




మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ఐటీ పరిశ్రమల శాఖ శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దుల్ల శ్రీధర్ బాబుకు మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి ఆదివారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో డివిజన్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి శ్రీధర్ బాబుకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. మంథని డివిజన్ కేంద్రంలో మొట్టమొదట ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని శ్రీధర్ బాబును మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ బృందం కోరారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తానని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోడారి మల్లేష్, సహాయ కార్యదర్శి మాదరబోయిన కిషన్, కమిటీ సభ్యులు ఏలువాక కుమారస్వామి, కాసు తిరుపతి యాదవ్, మల్యాల దేవేందర్, పొన్నం శ్రీనివాస్, వెల్మ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గువ్వల రమేష్, చిలువేరి మహేందర్, వాసు గౌడ్, కుమార్, మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# కాలనీలో అంబేద్కర్ జ్ఞానమాల


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ జ్ఞాన మాల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి ఎనగందుల కొమురయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ , పూలే అగ్రకుల ధోరణి విముక్తి కోసం అహర్నిశలు పాటు పడ్డారని, దీనికి దళితులు విద్యవంతుకులై చదువుకోవాలని, దాంతో గౌరవం మర్యాద వస్తుందని తెలిపారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కోకన్వీనర్ ఆకునూరి బాలంకూస్, ఆలిండియా అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య, మేకల సురేష్, మోహన్, రమేష్, కుమార్, జనార్దన్, విశాల్, శ్రీనివాస్, శంకర్ తదితరులున్నారు.

# యాసంగిలో అరిగోస



## కోతలకు ముందే మూగజీవాలకు మేత
## నీళ్లు లేక నోరుల తెరుస్తున్న పచ్చని పంట పొలాలు



*గుండాల మార్చి 16 ప్రభాతవార్త :*
యాసంగి సీజన్ రైతులకు అరిగోసను చూపిస్తున్నది. వ్యవసాయం సమస్యల సుడిగుండంలో చిక్కుకుంది. ఒకటేమిటీ అనేక కష్టాలు రైతన్నలకు సవాల్ గా నిలుస్తున్నాయి.ఎప్పటిలాగే ప్రయివేటు వడ్డీల బారీన పడుతున్నారు. అప్పుల తిప్పలు తప్పడం లేదు. రైతు సంక్షేమ పథకాల అమలు మూడుఅడుగులు ముందుకు, ఆరడుగులు వెనక్కిలా ఉంది. ఒక్కో రైతు కుటుంబానికి రెండు లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ పూర్తిస్థాయిలో నెరవేరకుండా పోయింది .. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టిన తర్వాత కూడా సాగునీటి ఇబ్బందులు గుండాల మండలం వ్యవసాయ రైతంగాన్ని వెంటాడుతూనే ఉన్నాయి. భూగర్భజలాలు పడిపోవడం, మోటార్లు కాలిపోవడం సర్వసాధారణమైంది. బోర్లు ఎండిపోయి, మోటార్లు కాలిపోయి పంటలు నీటి ఎద్దడికి గురవుతున్నాయి. భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయి రైతులు కష్టాలకడలిలో కొట్టుమిట్టాడుతున్నారు.యాసంగి నేపథ్యంలో జిల్లాల్లో ముందస్తుగా సాగుచేయడంతో ప్రత్యేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆరుగాలం పడ్డ శ్రమను కోల్పోతారు.ప్రభుత్వ ప్రణాళిక సరిగ్గా లేకపోవడంతో నష్టం రైతుల నెత్తిమీద పడుతున్నది.సాధారణంగా అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు యాసంగి సీజన్ ఉంటుంది. మొత్తం పంటల్లో డె బ్బ ౦ ఐ ఎనిమిది శాతం మాత్రమే ఖాస్తులోకి వచ్చింది. వరిసాగు తగ్గింది. వ్యవసాయానికి గానీ, రైతులకుగానీ సాయం సమయానుకూలంగా చేరడం లేదు. రైతు భరోసా దగ్గర నుంచి రుణమాఫీ వరకు అమల్లో విపరీతమైన జాప్యం చోటుచేసు కుంటున్నది. రుణమాఫీ అరవైశాతం మంది రైతులకే వర్తిస్తుండగా, మిగిలిన వారికి ఉత్తచెయ్యే. అలాగే కొంత మంది రైతులకురెన్యూవల్చేయకపోవడంతో కొత్తగా సహకార అప్పులు సైతం పుట్టడం లేదు.రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సైతం స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు రుణాలు ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన క్షేత్రస్థాయిలో మాత్రం బ్యాంకర్లు సవా లక్ష కొర్రీలు పెడుతున్నారు. వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ 'రైతుడిక్లరేషన్'లో రుణమాఫీ, రైతుభరోసా, కౌలురైతులతోపాటు భూమిలేని నిరుపేదలకు ఆర్థిక సాయం చేస్తానంది. కాగా ఈ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమవుతుందనే విమర్శలు సైతం లేకపోలేదుఈ పరిస్థితుల్లోనే ప్రభుత్వం ప్రతిపక్షాల వైపులనుండి ఆరోపణలు, విమర్శలు మూటకట్టుకుంటున్నది.ప్రాజెక్టుల నిర్వహణ లోనూ నిరక్ష ్యం కనిపిస్తున్నదని సాగునీటిరంగ నిపుణులు వ్యాఖ్యానిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల, అడ్డగూడూరు, మోత్కూరు ఆత్మకూరు ,మోట కొండూరు, రాజాపేట, వలిగొండ తదితర మండలాల్లో సాగునీటి వనరులు లేక చేతికి అంది వచ్చిన వరి పంటలు కోతలకు ముందే పశువులకు మేతగా మేపుకోవాల్సిన దుస్థితి దాపరించింది. సాగునీటి వనరులతో ప్రవహించాల్సిన కాలువలు నేడు పిచ్చి మొక్కలతో అల్లుకపోయి బొందలుగా మారిన సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొల్లాలుగా ఉన్నాయి. ప్రధానంగా గుండాల మండలంలోని బురుజు బావి ,వెల్మజాల , కొమ్మాయి పల్లి,సీతారాంపురం ,బ్రాహ్మణపల్లి రామ్నార, మాసాన్ పల్లి ,మరిపడిగ, గంగాపురం, గుండాల, తుర్కలశాపురం, పెద్ద పడిశాల, వస్తా కొండూరు ,నూనె గూడెం, బండ కొత్తపల్లి గ్రామాల్లో పచ్చని పంట పొలాలే బీటలు వారి ఎండిపోతున్న దృశ్యాలే దర్శనమిస్తున్నాయి. ఇదే పరిస్థితి యాదాద్రి జిల్లా పరిధిలోని అనేక మండలాల్లో నెలకొన్నది. చేతికి అందోచ్చే వరి పంట పొలాలు కళ్లెదుటేదుటనే మూగజీవాలకు మేతగా మేపుకోవాల్సిన దుస్థితి దాపురించడంతో బక్క చిక్కిన బక్క రైతులు గుండెలు బాదుకుంటున్నారు. ప్రధానంగా జిల్లా పరిధిలోని రాజాపేట, గుండాల, ఆత్మకూరు తదితర మండలాల్లో కరువు కరాల నృత్యం చేస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సాగినటువంటి కోల్పోయి బీటలు పారి ఎండిపోతున్న పంటలను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గుర్తించి ప్రభుత్వం మంచి నష్టపరిహారం అందేలా ప్రత్యామ్నాయ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 16 ప్రభాతవార్త*



త్రైత సిద్ధాంత ఆదికర్త, శతాధిక గ్రంధకర్త, త్రిమత ఏకైక గురువు ప్రబోధాశ్రమ స్థాపకుడు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరస్వామి రచించిన 100 ఆధ్యాత్మిక త్రైతసిద్ధాంత గ్రంధాలను త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందు జ్ఞాన వేదిక కోదాడ వారి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎన్‌జివో కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించి త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధాల గొప్పతనాన్ని వివరించారు. అలాగే ఈనెల చివరన నిర్వహించే ఉగాది పండుగ ప్రాశస్త్యాన్ని భక్తులకు, ప్రజలకు వివరించి ఉగాది పండుగ రోజు 6 గుణాలకు ప్రతీకగా షడ్రుచుల ప్రసాదం తయారు చేసి దైవ ప్రార్ధన అనంతరం స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మనిషిలో ఉన్న అన్ని గుణాల సారమే ఉగాది పచ్చడి రుచుల సందేశమని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవాసమితి ఇందు జ్ఞానవేదిక కోదాడ - హుజూర్‌నగర్ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు,సభు ్యలు చల్లా నరి ్సంహారావు,జాస్తి శివరామకృష్ణ,ముత్తవరపు శైలజ,వంగాల మహేష్,దైదా శ్రీనివాస్,విజయ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా డోలోత్సవం, పవళింపు సేవా మహోత్సవం

*మేళ్లచెరువు మార్చి 16 ప్రభాతవార్త*

స్థానిక శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్యస్వామి ఆలయంలో, వేపలమాదారం గ్రామంలో వేంచేసియున్న శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్యస్వామి ఆలయంలో ఆదివారం సందర్భంగా డోలోత్సవం, పవళింపు సేవా మహోత్సవం, దైవనామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, సామూహిక కుంకుమార్చనలు, అభిషేకములు, హారతు లు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీలక్ష్మి తిరుపతమ్మ నాటక ప్రదర్శన భక్తులందరినీ ఆకట్టుకుంది. వివిధ సాంస్కృతిక కార్య క్రమాలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో వేదపండితులు, ఆలయ కమిటీల సభ్యులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## సూర్యదేవునికి ఘనంగా సహస్రనామ అర్చనలు

*మేళ్లచెరువు మార్చి 16 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, శ్రీకోదండ రామాలయంలో ఆదివారం సందర్భంగా సూర్యదేవునికి సూర్య నమస్కారము లు, సహస్రనామ అర్చనలు, అభిషేకములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో నరగిరినాథుని రంగబ ్టరాచా ర్యులు,సుదర్శనం ప్రసా దాచా ర్యులు,ఎ ాహానకృ ష్ణమా చార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్ర సాదాచా ర్యులు ,చెట్లూరివాసుదేవాచార్యులు,జోష్యుల శ్రీరా మచంద్రవ ూర్తి,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు,బొ్రా రాజగోపా లాచార్యులు,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్యతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నరసింహునినిత్యకళ్యాం

*మఠంపల్లి. మార్చి 16 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.